Regd No M 1113

వంపుటం 49 సంచిక 24

ఆంధ్రపత్రికలో
ప్రతి ఆదివారము
ప్రచురించుచున్న
మహాభారతము
తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

మహిళల హృదయాలను
లక్ష్మి బత్తీలు
N.K.SUBBIAH SETTY & SONS
KOKILA BUILDING, BANGALORE-2.

గురువారం 26 4-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

శ్రీశైలంవద్ద కొల్లాపురం అణువిద్యుత్కేంద్రానికి అనువైనచోటు

సలపరిశీలనార్థమై వచ్చిన శ్రీ హయత్ సంఘం సుముఖత

శ్రీశైలంప్రాజెక్టుకు తోడుగా నెలకొల్పే సూచన: కేంద్రంఆమోదిస్తేవచ్చేప్రణాళికలో పనిమొదలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 25

దేశములోని వివిధరాష్ట్రాలలో కేంద్రప్రభుత్వము నెలకొల్ప ఉద్దేశిస్తున్న అణువిద్యుత్ కేంద్రాలస్థాపన అవకాశాలను పరిశీలించేందుకు నియమించబడిన స్థలనిర్ణాయక సంఘమువారు మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపురం సమీపాన వున్న స్థలముపట్ల సుముఖత వెల్లడించారని విశ్వసనీయముగా తెలుస్తున్నది

ఈ సంఘానికి శ్రీ హయత్ అధ్యక్షులు ఈ సంఘమువారు ఆంధ్రప్రదేశ్ పరిశీలన డైరెక్టరు శ్రీ పి యన్ శాస్త్రి విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు శ్రీ పి లక్ష్మీపతిగార్లతో కలిసి మొన్న పోమబారముశాడు ఈ స్థలమును దర్శించారు

ఇది కొల్లాపురమునకు అయిదుమైళ్ళ దూరములో కృష్ణానదీ తీరాన వున్నది శ్రీశైలకొండల సమీపములో సిద్ధేశ్వరానికి ఎదురుగా కొల్లాపురంవద్దవున్న ఈస్థలం అణువిద్యుత్ కేంద్రస్థాపనకు అనువుగా వున్నట్లు స్థలనిర్ణాయక సంఘం వారు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది ఈ స్థలానికి మూడుమైళ్ళ దూరములో ఎగ్రామము లేదు పది మైళ్ళవరకు ఎక్కువ జనభావున్న గ్రామాలులేవు

ఈ అణువిద్యుత్ కేంద్ర వుత్పాదన శక్తి మూడులక్షల కిలోవాట్లువుంటుంది శ్రీశైలం విద్యుత్ ప్రజక్టుకు ఈ కేంద్రము అనుబంధముగా వుంటుంది. వరదల కాలములో శ్రీశైలం ప్రాజక్టుఎక్కువ వుత్పత్తి చేయగలిపప్పటికీ, వరదలు తగ్గాక విద్యుత్ వుత్పత్తికొంత తక్కువ అవుతుందట ఆకాలంలో కొల్లాపురం వద్ద అణువిద్యుత్ కేంద్రము అవసరమైన విద్యుత్‌ను నిరాఘాటముగా సరఫరా చేయడానికి అవకాశము వుంటుంది

కొల్లాపురం వద్ద అణు విద్యుత్ కేంద్ర నిర్మాణానికి భారత ప్రభుత్వము వారు అంగీకరిస్తే దీని నిర్మాణము వాల్డవ ప్రణాళికా కాలంలో ప్రారంభిస్తారు అయితే మూడవప్రణాళికాంతములోనే కొన్ని ప్రాథమిక చర్యలు ఈ సందర్భముగా తీసుకోబడతది

శ్రీశైలం ప్రాజక్టు ఖర్చు దు 49 కోట్ల రూపాయలనీ, విద్యుత్ వుత్పాదనకిక్తి దాదాపు అయిదు లక్షల కిలోవాట్లు అనీ పాకుటలకు విడిరిగే

నెల్లూరు జిల్లాలో స్థల పరిశీలన

నెల్లూరు, ఏప్రిల్ 25 — అణు విద్యుత్ కేంద్ర స్థాపనకొరకు స్థలాలను పరిశీలించేందుకు కేంద్రప్రభుత్వము నియమించిన శ్రీ హయత్ సంఘంవారు ఇక్కడికి 60 మైళ్లి దూరంలోని బోళ్ల పాలెంవెళ్లి చూచి వచ్చారు ఆతరువాతి వారు నెల్లూరు ధర్మల్ కేంద్రమునుకూడా పరిశీలించారు

నేటి ఉదయం ఇక్కడికి 20 మైళ్లలోవున్న మనుబోలు గ్రామానికివెళ్లారు ఈ గ్రామందగ్గర పెన్నానది సముద్రములో కలుస్తుంది వారికెంట పబ్లిక్ వర్క్సు, రవాణాదార్లు విద్యుత్, పరిశ్రమల శాఖల శాఖాధికారులతో ఉన్నతోద్యోగులు వున్నారు

శ్రీ దొబ్బా సుబ్బారెడ్డి నిన్నరాత్రి ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ పి సుబ్బారెడ్డి గౌరవార్థము విందుచేశారు ఈ విందుకు అణువిద్యుత్ కేంద్రస్థల నిర్ణాయక సంఘంవారు కూడా వచ్చారు

ఈ సందర్భమున వీరు రాష్ట్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ సుబ్బారెడ్డితో మాట్లాడారు

విందు అనంతరం శ్రీమతి జానకి పాటలు పాడింది శ్రీ ఆర్ యల్ రెడ్డి, శ్రీ యం కోదండరామరెడ్డి మాట్లాడారు

శ్రీ ఎ పి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కృష్ణా, గోదావరినదీజలాలు పెన్నాలోకి తీసుకొని వచ్చినప్పుడు పోమశిల ప్రాజక్టు అమలు జరగవచ్చునీ, దీనివాల్డవ ప్రణాళికలో చేర్చుటకు కృషి చేస్తామనీ చెప్పారు

రాష్ట్రంలో చిన్న రేవుల అభివృద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24 రాష్ట్రంలోని చిన్న రేవులను అభివృద్ధి పరచటానికి పి పై న చర్యలన్నిటినీ తీసుకోవటం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ భవనాలు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ తెలియజేశారు.

ఈ అంశంపై చేయబడిన వివిధ సూచనలను పరిశీలించేదుకు చిన్న రేవుల అభివృద్ధికి సంబంధించిన రాష్ట్రీయ సలహా మండలి మే 28 వ సమావేశ మవుతున్నదని మంత్రి చెప్పారు

ఈ చిన్న రేవుల పరిస్థితిని పరిశీలించటానికిగాను శాలిగు చిన్న రేవులను స్వయంగా చూడదలచామనికూడా అయన తెలిపారు అని నెల్లూరుజిల్లాలోని కృష్ణపట్నం, గుంటూరుజిల్లాలోని బాపట్లం, కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం, తూర్పు గోదావరిలోని కాకినాడ

నిర్మాణంలోఉన్న పంబెసలన ప్రస్తావించి కృష్ణమీద నిర్మింపబడుతున్న రంగాపురంవంతెన వచ్చే సంవత్సరం జూన్‌నాటికి 'పూర్తి అవుతుందని శ్రీ అహ్మద్ అలీఖాన్' చెప్పారు 1963 జూన్‌నాటికి పూర్తి చేయాలనుకున్న భద్రాచలం వంతెన వచ్చే సంవత్సరాంతానికి పూర్తి కానుందని ఆశిస్తున్నామన్నారు

"అణ్వస్త్రాలు తయారుచేయం; మరొకరినుండి తీసుకోం"

సమితికి రష్యాప్రభుత్వం హామీ థాంట్‌కు వ్రాసిన లేఖ రాజ్యసభకు సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:

అణ్వస్త్రాలు తయారుచేసే సంకల్పంగాని, లేదా ఇతరులనుండి స్వీకరించే ఉద్దేశ్యంగాని తమకులేదని పునరుద్ఘాటిస్తూ భారతప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి తెలియపరిచింది ఐక్యరాజ్యసమితి 16 వ సర్వసభ్యసమావేశంలో, అణ్వస్త్రాలు వివిధరాజ్యాలకు పంపిణీ కాకుండా నివారించాలంటూ ఆమోదించిన తీర్మానం ప్రకారం, ఎటువంటి చర్య అయినా తీసుకోడానికి భారతప్రభుత్వానికి సమ్మతమేననికూడా తెలియపరచింది

సమితికి భారతప్రభుత్వం పంపినలేఖ ప్రతిని, విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఇవాళ రాజ్యసభకు అందజేసింది

మార్చి 25 వ సమితికి, ప్రభుత్వం ఈ లేఖ వ్రాసింది సమితి ప్రధాన కార్యదర్శి, వ్రాసినలేఖకు పంపిన సమాధానమిది అణ్వస్త్రాలులేని రాజ్యాలు అణ్వస్త్రాలు తయారుచేయకుండా, లేదా ఇతరులనుండి పొందకుండా ఒప్పందం కుదుర్చుకోడానికి ఇష్టమైనా తెలుపవలసిందిగా కోరుతూ సమితి ప్రధాన కార్యదర్శి ఆ లేఖద్వారాగా సమితి ఆమోదించిన స్వీడన్ తీర్మానానికి సర్వసమ్మతమే ఈ లేఖ

ఇందుకు భారతప్రభుత్వం ఎంపిన సమాధానం పూర్తిగా ఇలా ఉంది "అణ్వస్త్రాలు లేకుండా చేయడం అత్యవసరం సార్వత్రిక సమగ్ర నిరాయుధీకరణ లక్ష్యాన్ని సాధించడానికి ఇది శాంతిప్రాయమైనవిద్య సామాజికంగా క్షుర్వవాతాన్ని చేయగల అణ్వస్త్రాలు కల్గి, మానవజాతి, మానవ నాగరికతల్ధ్వంసమైపోగల ప్రమాదంవుంది తటస్థ ప్రదేశాలను తొలగించలేని భ్రాంతి ఇదేమ అణ్వస్త్రాలు కలిగివున్న రాజ్యాలపై వుంది చాలా దేశాలు తమ అణ్వస్త్రాలు తాముకూడా తయారు చేయగలమని తమ్ముతూన్నవి, ఒక వైపున పాంతికత పురోభివృద్ధి మరొకవైపున సైనిక కూటాలలో ఆయా రాజ్యాల చేరికలు పెద్ద దేశాలు అణ్వస్త్రాలను తయారు చేయగల అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నది"

నేరనిరోధక చట్టంక్రింద ఖేదు

20 ఏళ్ళవరకు పొడిగించే నిమిత్తంఘనా అధ్యక్షునిబిల్లు

అక్రా, ఏప్రిల్ 24 నేరనిరోధక చట్టంక్రింద జైళ్లలోవున్న నిర్బంధితుల ఖేదు శిక్షలను 5 10 ఏళ్ళవరకు పొడిగించటానికి అవకాశమిచ్చే బిల్లును నేడు ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామే న్కుమూహ విడుదలచేశాడు

ఈ చట్టంక్రింద నిర్బంధింపబడి విడుదలైన వ్యక్తి అట్టి చర్యలను చేస్తున్నట్టు రుజువైతే తిరిగి 20 ఏళ్ల గరిష్ఠ వ్యవధి వరకు ఖైదు శిక్షను ధించటానికి ఈ బిల్లుకలుగ చేస్తున్నది

ప్రభుత్వం, పార్టీ జతిలోని అవినీతికరమైన పంథు ఒద్రోహాలకు లను అణగద్రొక్కటానికి వుద్దేశించే మరో బిల్లు నేడు విడుదల చేయబడింది.

రష్యా అధ్యక్ష, ప్రధానులుగా మళ్ళీబ్రెజ్నెవ్ క్రుశ్చేవ్‌లఎన్నిక

అధ్యక్షమండలిలో తిరిగి వొరోషిలోవ్‌కు స్థానం

మాస్కో, ఏప్రిల్ 24 సోవియట్ యూనియన్‌కు అధ్యక్షుడుగా శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్, ప్రధానమంత్రిగా శ్రీ నికితా క్రుశ్చేవ్ నేడు మళ్ళీ ఎన్నికైనారు

సోవియట్ పార్లమెంటు ఉభయ సభల సమష్టి సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి మార్షల్ క్లిమెంట్ వొరోషిలోవ్ కూడా అధ్యక్షమండలికి తిరిగి ఎన్నికైనారు పాత అధ్యక్షమండలిలో ఉపాధ్యక్షులైన 15 మంది లో జరవిప్పు మికతా రంతా మళ్ళీ ఎన్నికైనారు. శ్రీ జవరావ్ హ్మాన్‌కి శ్రీ విశ్వనాథరావ్ ఎన్నుకోబడినారు పాత అధ్యక్షమండలిలోని మికతా 16 మందిలో 12 మందికి ఈ పారిస్థానం లభించలేదు

కొత్త అధ్యక్షమండలి ఎన్నిక పూర్తి కావటంతో శ్రీ క్రుశ్చేవ్ తమ ప్రభుత్వ రాజీనామాను సభకు సమర్పించారు ఆ వెంటనే కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటి సభ్యుడు శ్రీ నికోలాయ్ గాడ్రోవ్ శ్రీ క్రుశ్చేవ్‌లో విశ్వాసాన్ని పునరుద్ఘాటించినట్లు కన్పించినారు పార్లమెంటును కోరారు అటుపైన శ్రీ క్రుశ్చేవ్, మరొక జాలు గేండ్ల పాటు, ప్రధానిపదవికి ఎన్నికైనారు తర్వాత ఆయన ప్రభుత్వ సభ్యులపేర్లను సభవారికి వినిపించబడింది.

వాయుమండలంలో అణ్వస్త్ర పరీక్షలకు శ్రీ కెనెడీ ఉత్తర్వు

పసిఫిక్‌లో ఇక కొద్దిరోజుల్లోనే ప్రారంభ మవుతాయని అణుశక్తి సంఘం ప్రకటన

ఖండాంతరవేధి అస్త్రాలుకూడా పరీక్షించే సూచన

వాషింగ్టన్ ఏప్రిల్ 25:

వాతావరణంలో అణ్వస్త్రపరీక్షలను పరంపరగా కొనసాగించేందుకు అధ్యక్షుడు కెనెడీ తన అంతిమ ఆమోదం తెల్పారు కొలదిరోజులలోనే ప్రయోగాలు ప్రారంభంకావచ్చు

ఖండాంతర వేధులను, పర్మిరీస్‌ల నుంచి పోలరిస్ రాకెట్లను, పడ మెగాటన్నుల శక్తిగల అస్త్రాన్ని అమెరికా పాటవ పరీక్షార్థం ప్రేల్చవచ్చు వనకొంటున్నారు

ప్రయోగాలు ఎప్పుడు పొద్యమైతే అప్పటినుంచి అణ్వాయుధ పాటవ పరీక్షలు జరుగుకలవని అణుశక్తి వ్యవహారాలసంఘం నిన్న ప్రకటించింది దీని అర్థం నేడుకాని మరి కొలదిరోజులలో కాని, వాతావరణ పరిస్థితులబట్టి మొదటిప్రయోగం జరుగుతుందని అణుశక్తి సంఘ ప్రతినిధి అన్నారు

ప్రయోగ కార్యక్రమ నిర్వహణకు 12,000 మందితో ఒకదళం ఏర్పాటు చెయ్యబడింది విమానాలలోను, నౌకలలోను వీరుప్రయోగస్థలికి చేరివున్నారు

రెండుమూడు నెలలపాటు జరిగే పరీక్షలలో అణస్త్రాల శక్తిఏమిటో సందేహాతీతంగా తెలిపోగల దనుకొంటున్నారు అన్ని పరీక్షలలోకి 10 మెగాటన్నుల పరీక్షే గొప్పదికాగలదని అభిజ్ఞులు ఆశిస్తున్నారు అంటే అది కోటి టన్నుల టి ఎన్ టి శక్తి కలదన్నమాట రష్యనులు లోగడప్రేల్చిన 58 మెగాటన్నుల అస్త్రంతో పోల్చి చూస్తే ఇది చాలా చిన్నదన్నమాట

డెహ్రాడూన్‌కు శ్రీ నెహ్రూ ప్రయాణం

శనివారంనాడు తిరిగి ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు డెహ్రాడూన్‌కు బయలుదేరివెళ్లారు నీరిక్కడ మూడురోజుల విశ్రాంతితీసుకుంటారు

శ్రీ నెహ్రూతో ఆయనసోదరి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ పశ్చిమ బెంగాల్ గవర్నరు కుమారి పద్మజా నాయుడుగూడా వెళ్లారు ప్రధాన మంత్రి బాగాకులాసాగా కనిపించారు

గోవియాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, రక్షణమంత్రి శ్రీ కృష్ణ మేనన్ గమలు, ఇంగవాలాఖమంత్రి శ్రీ మూలచియా, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ కోటి రఘు రామయ్య పాలం విమానాశ్రయంలో శ్రీ నెహ్రూకు వీడ్కోలిచ్చారు

ప్రధాని శనివారంనాడు యిక్కడికి తిరిగివస్తారు

మే 7 న ఆంధ్ర శాసన సభ్యుల సమావేశం

హైదరాబాద్ ఏప్రిల్ 25 ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు మే 7 వ తేదీన భారత రాష్ట్రపతి ఉప రాష్ట్రపతులను ఎన్నుకొనుటకుగాను శాసనసభా మందిరములో సమావేశ మవుతారు ఈ ఎన్నికకు శాసన సభా కార్యదర్శినీ అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసరుగా నియమించారు

రాయలసీమ జ్ఞాపకనివారణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 25 రాయలసీమలో జ్ఞాపకాన్ని నిరూపించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తెచ్చేందుకు ఒక పథకం తయారవుతోందని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ నేడు లోక్‌సభలో శ్రీ రామకృష్ణారెడ్డి ప్రశ్నకు జవాబుగా చెప్పారు

ఎగుమతి బోనస్ పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 ఎగుమతి ప్రోత్సహించే బోనస్ పథకాన్ని ప్రవేశపెట్ట వలసిందిగా వారి పరిశీలన చేసిన అభ్యర్థన ప్రభుత్వం నియమించిన సంఘం పరిశీలించగలదని ఆహార శాఖమంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ నేడు లోక్‌సభలో చెప్పారు.

మలయాసియా ఏర్పాటుకు ప్రధాని నెహ్రూ మద్దతు

ఆగ్నేయాసియాలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అంతరింపజేసే రాజమార్గమని అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:

మలయాసియా ఏర్పాటు మంచిదనీ, ఆగ్నేయాసియాలో బ్రిటిష్ సామ్రాజ్యానికి స్వస్తివాచకం పలికేందుకు అది చక్కని రాజమార్గంవంటిదనీ ప్రధాన మంత్రి నెహ్రూ అభిప్రాయపడినారట

సింగపూరు ప్రధాని లీక్వాన్‌యూ, శ్రీ నెహ్రూతో రెండురోజుల సంప్రతింపుల అనంతరం, నేడు పత్రికాప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ ఈ విషయం వెల్లడించారు

శ్రీ లీ ఇంకా ఇట్లాఅన్నారు: శ్రీ నెహ్రూతో నేను ఆసియా,ఆగ్నేయాసియాలకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించాను మేమతలపెట్టిన మలయాసియా నిర్మాణంగురించి వారికి విపులంగా తెలియజేశాను స్వతంత్రసమాఖ్య అయిన మలయా స్వపరిపాలన వాధికారం కలిగిన సింగపూరు, బ్రిటన్ వలపలుగా వున్న ఉత్తర బోర్నియో, సారవాక్, బ్రూనీకలిసి మలయాసియా రూపొందటమే ఆగ్నేయాసియాలో బ్రిటిష్ సామ్రాజ్యానికి భరతవాక్యం పలికేందుకు సముచితమైన, తెలివైనమార్గమని మా అభిప్రాయం మా అభిప్రాయం శ్రీ నెహ్రూకు బాగా బోధపడిందనీ, ఇది నిజంగా ఈ ప్రాంతంలో బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించడానికి చక్కని రాజమార్గమనే భావం వారికికూడా కలిగిందనీ మా సంప్రతింపుల తర్వాత మాకు తోచింది

కైరోలోని ఆఫ్రోఆసియన్ సమ్మేళనం కార్యాలయంవారు ఈ ఏర్పాటును 'సర్వవిధాలా' అని అభివర్ణించిన విషయంకూడా నేను శ్రీ నెహ్రూదృష్టికి తెచ్చాను దాని మీదట శ్రీ నెహ్రూ భారతదేశానికి అధికారరీత్యా ఆ సమ్మేళనంతో ఎటువంటి సంబంధంలేదనీ కనుక వారి వైఖరి ప్రకటన అవసరమనీ అన్నారు ఆ సమ్మేళనంలో ఏ ప్రభుత్వానికీ ప్రాతినిధ్యం లేదనీ అది అనధికారసంస్థ మాత్రమే అనికూడా శ్రీ నెహ్రూ చెప్పారు పశ్చిమ ఇరియన్‌పై ఇండొనీషియా వాదాన్ని సమర్థించినప్పటికీ ఈ విషయంలో మా సంకల్పాన్ని ఆఫ్రికా, ఆసియాదేశాలన్నీ సమర్థించి బలపర్చితాయని నేను ఆశిస్తున్నాను

నేను త్వరలో నే ఈజిప్టు, ఇంగ్లాండు, యుగోస్లావియా వెడుతున్నాను అక్కడికూడా ఈ మా పథకం గురించి ప్రముఖులకూ, వాయకులకూ వివరించుతాను

కొన్నది శర్దుక్లాసు టిక్కట్టు - సెకండుక్లాసు పెట్టెలోఖ్కెశాఖ సుక్లాసయిన అమ్మాయి బున్నారులే దాంతో-

బియ్యానికి కనీసధర

కేంద్రప్రభుత్వ ఆలోచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 బియ్యానికి కనీసధర నిర్ణయించాలనే ప్రతిపాదన భారతప్రభుత్వ పరిశీలనలోఉంది పరిపంట ఈసారి సంతృప్తికరంగాఉన్నా పరిహాస జరుగుతున్న ప్రదేశాలలో కొంత భాగం జనము పొసుకై పు మళ్లించటం జరిగింది

జనసుముదర ఎక్కువగా ఉండటమే యిందుకు కారణం సొదాన్ని పరిహరించి జనసుకు మళ్లించటాన్ని నిరోధించటానికిఅనువైనవిధంగా బియ్యానికికనీసధర నిర్ణయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లున్నది ఈ పరిస్థితులో జనసుదర పెరగకుండాకూడ చర్యలు తీసుకోవలసివుంది

ఇతర ఆహారధాన్యాలకుకూడ కనీసధరలు నిర్ణయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది గోధుమకు సంబంధించి పంటధరకూ కనీసధరలు ఉత్పత్తివ్యయానికి అనుగుణంగాఉన్నాయి గోధుమ విషయంలో భారత్‌ను స్వయంపోషకం చేయాలంటే ప్రభుత్వం కనీసధరలను మరికొంత పెంచవలసిఉంటుంది

చెరకుధరలవిషయంలోకూడ పరిశీలన ఏనాడో జరుగవలసిఉంది ఈ ధరలు చాలా ఎక్కువగాఉన్నందువల్ల ఆహారధాన్యాలు పండించేభూములు క్రమంగా చెఱకు పంటవైపు మళ్లించబడుతున్నాయి చెఱకుధరలను తగ్గించటం ద్వారా మాత్రమే చెఱకు ఎక్కువగా పండిస్తున్న రాష్ట్రాలలోని పంటలు తిరిగి పక్కదారిపట్టకుండా

తటస్థ రాజ్యాల ఆర్థిక మహాసభ

కైరో, ఏప్రిల్ 25 తటస్థరాజ్యాల ఆర్థిక మహాసభను వచ్చే మే జూన్ నెలలో నిర్వహించే అవకాశాన్ని పరిశీలించుటకు యుగోస్లావ్, సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు ఈజిప్టు పత్రికలద్వారా తెలుస్తోంది

మహాసభ తేదీని ప్రదేశాన్ని నిర్ణయించడానికి తత్ఫలితంగా జరుగుతున్నాయని మధ్యప్రాచ్య వార్తాసంస్థ తెల్లడించింది 20 దేశాలకు ఆహ్వానాలు వెళ్ళాయని, కైరో ప్రభుత్వం తన అంగీకారాన్ని పంపిందని "అల్ అహ్రామ్" పత్రిక తెల్లడించింది.

నౌకా నిర్మాణరంగంలో బ్రిటన్, జపాన్‌ల ముందంజ

గతంలో కన్నా బ్రిటన్ తగ్గుముఖం: లాయిడ్స్ రిజిస్టర్ వెల్లడి

లండన్, ఏప్రిల్ 24 1962 లోని మొదటి మూడునెలల్లో నౌకా నిర్మాణరంగంలో ప్రపంచంలోకల్లా బ్రిటన్, జపాన్‌దేశాలు ముందు స్థానాలు అలంకరించాయి ఆతర్వాతి స్థానాలను పశ్చిమజర్మనీ, స్వీడన్, ఫ్రాన్సుదేశాలు ఆక్రమించుకున్నట్టు లాయిడ్స్ నౌకా నిర్మాణ రిజిస్టరీ వెల్లడిచేసింది

కాని జపాన్ ఈ రంగంలో ముందుకు చొచ్చుకుని పోతూవుండగా బ్రిటన్ వృద్ధిత్తి తగ్గిపోతున్నదని వివేదిక తెల్పింది

గత 4 ఏళ్ళలో ఎన్నడూనిర్మించనంత ఎక్కువగా జపాన్ వర్తక నౌకలను నిర్మిస్తున్నదని లాయిడ్స్ నివేదిక తెల్పింది

మార్చి ముగిసేనాటికి జపాన్‌లో మొత్తం 12 58 297 టన్నుల శక్తిగల 138 నౌకలు నిర్మాణంలో వున్నాయి ఇది గత ఏడాదిలోకన్నా 1 19 78 టన్నుల పెరుగుదలను చూపుతున్నది

బ్రిటన్ 18 59,297 టన్నుల శక్తిగల 200 నౌకలు నిర్మిస్తున్నది గత కతంలో కన్నా 56,602 టన్నులు తక్కువ

యుద్ధానంతరం 1958 పారంభంలో బ్రిటన్ అత్యధికంగా 28 45 408 టన్నుల నౌకలు నిర్మించింది ప్రస్తుత టన్నేజ ఇందులో 42 శాతం తగ్గింది

తృతీయ స్థానం పొందిన పశ్చిమ జర్మనీ 8,44,812 టన్నుల శక్తిగల 168 నౌకలను నిర్మిస్తున్నది స్వీడన్ 7 88 786 టన్నుల మోయగల 66 నౌకలను, ఫ్రాన్సు 7 25,480 టన్నుల మోయగల 103 నౌకలను నిర్మిస్తున్నది

ప్రస్తుత నిర్మాణంలో నిటన్నేజిలో ఫ్రాన్సు కొత్త రికార్డును స్థాపిస్తున్నదని లాయిడ్స్ తెల్పింది

మద్రాస్, ఏప్రిల్ 25 వచ్చే 24 గంటల్లో తెలంగాణా రాయలసీమలో వెదురుకూడా ఉరుములతో జల్లులు పడతాయి మిగతా ప్రాంతములో వాతావరణం పొడిగా వుంటుంది పొయంత్రం కేళి మద్రాస్‌లో ఉరుములు ఉరుమ వచ్చును అత్యధికోష్ణం 42 డిగ్రీలు రెంటచింతలలో నమోదు అయింది

మిలమిల మెరుస్తూ మృదువుగాజారే
ఐరిస్ సిరాలు
బినర్సి కెమికల్ లేబొరేటరీస్
బెంగుళూరు 12 : : మద్రాసు 20

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
దావా No 1037/62

వాది ఎ ఎం మురుగయ్యశెట్టి
ప్రతివాది కరణం రామానుజయ్య

కరణం రామానుజయ్యకు, ఇరుకం గ్రామం, నూరూరుపేట తాలూకా, నెల్లూరుజిల్లా వైదావారు 495లున్ను ఖర్చులురాబట్టుకొన దావాలై 30-4 62 ఉ॥ 11 గంటలకు మూడవజడ్జీయెదుట విచారింపబడును ఏ ఎస్ కృష్ణన్
వాది తరఫు అడ్వకేటు, మద్రాసు

కావలెను

శ్రీ సత్యసాయి హాస్పిటల్ ప్రశాంతి నిలయం, అనంతపూరుజిల్లాకు, ఎం బి బి ఎస్ లేక అనుభవంగల ఎల్ ఎం పి లేక గవర్నమెంటు సర్వీసు నుండి రిటైరైనవారు మెడికల్ ఆఫీసరు పనికి కావలెను (పూర్తి పరికరములు పని చేయుచున్న యిద్దరు డాక్టర్లయిప్పుడు యిచ్చట గలరు) జీతం అర్హతలు ప్రకారం యివ్వబడును దరఖాస్తులను, వెంకటరామన్, గీతాంజలి, తొమ్మిదవ బ్లాకు, పశ్చిమ కుమారపార్కు, బెంగుళూరు-20 కి 5-5-62 లోగా చేరవలెను (సం) డాక్టరు బి సీతారామయ్య, కార్యదర్శి

భారత ప్రభుత్వము
ఆహార వ్యవసాయమంత్రి శాఖ
No 6(18)/61 B/STI (P&D)

విశాఖపట్నం పోర్టులో నిల్వవుండిపోయిన గోసెపట్టాలు, హెచ్ ఆయరన్స్, చిలిపోయిన గోనెలు బహిరంగ వేలములో 1962 మే నెల 9-వ తేదీన ఉ॥ 11 గంటలకు విశాఖపట్నం, అసిస్టెంటు డైరెక్టరు (క్లియరెన్సు) వారి ఆఫీసువద్ద, రీజనల్ డైరెక్టర్ (ఫుడ్) చదరన్ రీజియన్, మద్రాసు, వారిచే విక్రయింపబడును వేలము కాపీలు కావలసినవారు అసిస్టెంటు డైరెక్టర్ (క్లియరెన్సు) విశాఖపట్నం, వారికి దరఖాస్తుచేసి ఉచితంగా పొందవచ్చును
DA-540(44)/62

టెండరు నోటీసు
చావలిపాడు పంచాయితీ
కైకలూరు తాలూకా

ఈ క్రింద వివరించిన పనులను చేయుటకు వీలుచేసిన టెండర్లు, కొటేషనులు 5-5-62 రోజు సా॥ 4 గంటలకు తీసుకొనబడును ఆరోజున సా॥ 5 గంటకు టెండర్లు, కొటేషనులు తెరువబడును వివరములకు పంచాయితీ ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకోవచ్చును

ఎస్టిమేటు జిట్టు

1 చావలిపాడు చెర్వుకు రూ రూ
పెట్టు రిపేరుచేయుట 75 5
2 లోకమాడి గర్వుమీద
నూతులు కట్టుట 1170 60
3 లోకమాడి గర్వుమీద
లెట్రిను కట్టుట 2000 100
4 చావలిపాడు పంచాయితీ ఎరియా
లోని ఇండ్లకు నంబరు ప్లేటులపై
నెంబర్లు వేయుట
5 మంచినీటి చెర్వులవద్ద ఉండు నిమి
త్తం రెండుబోర్డులు చేయుట

చావలిపాడు } ప్రెసిడెంటు
21-4-62 } చావలిపాడు పంచాయితీ

కోర్టు రుసుములు
తగ్గింపు ప్రతిపాదన

అహ్మద్ నగర్, ఏప్రిల్ 21 కోర్టు రుసుముల ప్రస్తుత రేట్లను తగ్గించాలనే సూచనకు తాము విముఖులమని భారత ప్రధాన న్యాయమూర్తి, శ్రీ బి పి సిన్హా నిన్న ఇచ్చట పేర్కొనియున్నారు

వారు మహారాష్ట్ర న్యాయవాదుల తొలి సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ పేద వారులకు చెందిన వ్యాజ్యదారులకు చవుకగా కోర్టు సహాయం అందించుటానికి వకీళ్ళ సంఘాలు ఏజెన్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు

సమావేశానికి బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, బ్రిటన్‌కు భారత రాయబారిగా నియమితులైన శ్రీ ఎం సి చాగ్లా అధ్యక్షత వహించారు

అమ్మకము

పీరాల రైల్వేస్టేషన్ సమీపమున ఆధునిక బంగళా కాంపౌండుతోచేరి అమ్మబడును కొనదలచినవారు తమధరలతో వివరములకు వ్రాయగోరడమైనది డా॥ ఎలిజబెత్ తామస్ వెట్టిపిది కొట్టాయం పోస్టు కేరళ

WANTED

SSLC (Appeared) or మెట్రిక్ పాస్ లేక పైయిన్డ్ విద్యార్థి విద్యార్థినులు చెలిగ్రఫిస్టులుగను టెలిఫోనుఆపరేటర్లుగనువైర్ లెస్ ఆపరేటర్లుగను శిక్షణపొందుటకు కావలెను వివరములకు 50N P M O పంపవలెను
PRINCIPAL
UTT College Arundelpet Guntur 2

టెండరు నోటీసు

ఆస్పరీలో గిడ్డంగి కట్టుటకుగాను 10-5-62 తేదీన సా॥ 3 గంటలవరకు సీలుచేసిన టెండర్లు ప్రెసిడెంటుచే అందుకొనబడును టెండరు షరతులు వారికి దరఖాస్తుచేసి పొందవలెను
(సం) పి విరూపాక్షరెడ్డి
ప్రెసిడెంటు, టి ఆస్పరీ లార్జి సైజుడు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ, ఆస్పరీ, ఆలూరు తా॥ కర్నూలు జి॥

ప్రకటన

విజయపురి, నాగార్జునసాగర్ డామ్ సైటుబద్ధగల ప్రాజెక్టు హాస్పిటల్‌తో పాటు రెస్టుహౌసులున్నియు లేదీ 28-4-62 నుండి 1-5-62 వరకు మూసియుంచబడును గాన ప్రజలు వీనినిఉపయోగింపవీలులేదు కాబట్టి యీకాలములో రోగులను డామ్ సైటువద్దకు విహారయాత్రకు వచ్చుటకు యేర్పాట్లు చేసికొనవద్దని తెలుపడమైనది ఏ దొరస్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, నూరూరుపేటపంచాయితీలో పెయిడుసర్వెంటుక్వార్టర్సు రెండు నిర్మించుటకు ప్రతి ఒక్కటి ఎస్టిమేటు మొత్తం రు 10,800/-లు విలువగల పనులుచేయుటకు సీలుచేసిన టెండర్లు 29-4-62 తేది సా॥ 4 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసు వారిచే తీసుకొనబడును ఆరోజే 4-30 గంటలకు సదరు టెండర్లు తెరువబడును సదరు పనులకు ప్రతియొక్క టెండర్లు పెట్టు కొనవచ్చును మిగతావివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకోవచ్చు
(సం) చిరమవ పెంచలయ్య,
కార్యనిర్వాహణాధికారి,
నూరూరుపేట పంచాయితీ నెల్లూరు జి॥

దక్షిణ రైల్వే, గుంతకల్లు డివిజన్
టెండరు నోటీసు నెం 67

ఈ దిగువ తెలుపబడిన పనులకు డివిజనల్ సూపరింటెండెంటు (పర్మనెంటు (బాంచి) దక్షిణరైల్వే, గుంతకల్లువారిచేత టెండర్లు ప్రత్యేకమైన సీలు చేయబడిన టెండర్లు 28-5-1962 సా॥ 4 గంటలవరకు తీసికొనబడును

క్రమ సం	పని వివరములు	పని సుమారు విలువ	ఎర్నెస్టు మొత్తము	టెండరు ఫారం ఖరీదు
		రు	రు	రు
1	గుంతకల్లు – టైపు I గృహములు కట్టుట (రెండతస్థులు) 48 యూనిట్లు	1,76,500/-	4,413/-	10/-
2	—do—	1,76,500/-	4,413/-	10/-
3	—do—	1,76,500/-	4,413/-	10/-
4	గుంతకల్లువద్ద టైపు I గృహములు కట్టుట (రెండతస్థులు) 56 యూనిట్లు	2,08,700/-	5,218/-	10/-
5	గుంతకల్లు – టైపు II గృహములు కట్టుట (రెండంతస్థులు) 48 యూనిట్లు	3,33,100/-	8,328/-	10/-
6	—do—	3,33,100/-	8,328/-	10/-
7	గుంతకల్లు – టైపు II గృహములు కట్టుట (రెండంతస్థులు) 36 యూనిట్లు	2,49,900/-	6,248/-	10/-
8	గుంతకల్లు – టైపు III గృహములు కట్టుట (2 యూనిట్లు)	17,400/-	435/-	10/-
9	రైచూరు – క్రొత్తి హెల్ యూనిట్ కట్టుట – I గ్రేడు	54,100/-	1,353/-	10/-

టెండరుఫారములు జారీచేయుటకు ఆఖరు తేది : 26—5—62 తేది సా॥ 12 గంటలు
డివిజనల్ సూపర్నెంటెండెంటు, దక్షిణరైల్వే, గుంతకల్లు వారిపద్ద ఎర్నెస్టుమని డిపాజిటు చేయుటకు ఆఖరు తేది: 26—5—62 తేది సా॥ 3 గంటలు
టెండర్లు తెరచు తేది 28—5—62 తేది సా॥ 4-30 గంటలు
ఇతర వివరాలు, టెండరు ఫారములు కావలసినవారు పైన తెలిపిన పనుల ఒక్కొక్కదానికి టెండరు ఫారము ఖరీదు (క్రింద పేర్కొన్నట్లు డివిజనల్ సూపరింటెండెంటు (పర్మనెంటు (బాంచి) దక్షిణరైల్వే, గుంతకల్లువారి ఆఫీసులో పోజరుపరచి పొందవచ్చును టెండరు ఫారములు ఇతరులకు మార్చబడదు

లండన్‌కు పాక్ క్రికెట్ జట్టు రాక

ధాటీ ఆట గురించి బర్కీ హామీ

లండన్, ఏప్రిల్ 25:

ఇంగ్లండుతో క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకై పాకిస్తాన్ క్రికెట్ జట్టు గతరాత్రి ఇక్కడకు చేరింది కెప్టెన్ జావెద్ బర్కీ విలేఖరులతో ముచ్చటిస్తూ ఆస్ట్రేలియన్ పద్ధతిలో క్రికెట్ ఆడడం తమ అభిమతమై వున్నదన్నారు

క్రికెట్ అభిమానులకు ఉత్తేజకరమైన వినోద మివ్వగలమనికూడా ఆయన పేర్కొన్నారు

"మేము చూపించిన ఆస్ట్రేలియన్ పద్ధతి క్రికెట్, ఇంగ్లండు క్రికెట్ జట్టును ఎన్నో కొనే సంఘం అధ్యక్షుడు శ్రీ రాబిన్స్ పేర్కొన్న పద్ధతి క్రికెట్ ఆడడం కూ అభిమతమై వున్నది కూకు పోటీ ఫలితం ఎంత ముఖ్యమో ఆశేరీతి కూడాఅంత ముఖ్యమే" అని శ్రీ బర్కీ అన్నారు

దరుసుగా ఆడేవాడు, తెలివిగా ఆడేవారు ఇంగ్లండు క్రికెట్ జట్టుకు ఎన్నో బోడగలరని శ్రీ రాబిన్స్ ఈమధ్య ప్రకటించి వున్నారు

ఇంగ్లండులో ఇప్పుడు మళ్ళా చురుగ్గుగా వున్నది పాకిస్తాన్ నుంచే వచ్చిందనే అనుమానం కూడా వున్నది. అందు చేత పాకిస్తాన్ ఆటగాళ్ళను వైద్యాధికారులు ఆశేష పర్యాయాలు పరీక్షించారు

ఈ విషయాన్ని పాకిస్తాన్ జట్టు మేనేజర్ శ్రీ ఆర్ జి హైదర్ ఒక గోష్ఠిలో ప్రస్తావించి "మాకు ఒక్కసారికాదు దాదాపు అరడజను పూర్ణ టీకాలు వేశారు మే మందరమూ క్షుభ్రంగా వున్నామని స్పష్టంగా చెప్పదలచాను" అని అన్నారు

పాకిస్తాన్ జట్టు నిన్న విమానమార్గంలో కరాచీనుంచి లండన్‌కు బయలుదేరింది.

జట్టు వివరమిది బర్కీ (కెప్టెన్), హనీఫ్ మహమ్మద్ (వైస్ కెప్టెన్), ఇమ్తియాజ్ అహమ్మద్ మహమ్మద్ హుస్సేన్, అలీముద్దీన్ డబ్ల్యు మాథియాస్, సజాద్ అహమ్మద్, నసీర్ ఖాన్, హనీఫ్ ఆసన్, ఆంటాన్‌వాడి పొజ, ఇజాజ్ భట్, ముష్తాక్ మహమ్మద్, ఇంతిఖాబ్ ఆలం, మురీద్ మలిక్, మహమ్మద్ ఫరూక్, అఫక్ హుస్సేన్, షహీద్ మహమ్మద్, అసిమ్ అహమ్మద్, బి గోడియర్ ఆర్ జి హైదర్ (మేనేజర్) మేజర్ ఎస్ ఏ రహ్మాన్ (అసిస్టెంట్ మేనేజర్)

పాకిస్తాన్-ఇంగ్లండు టెస్ట్ క్రికెట్ పరంపరలో ఏదైన విచిత్ర పరిస్థితి ఏర్పడితే తప్ప ఇంగ్లండు పూర్వపు జట్టు వాయిదాపడు శ్రీ పి బి హెచ్ మే ఈటెస్ పరంపరలో పాల్గొనబోరని తెలుస్తున్నది.

వచ్చే శీతకాలంలో ఆస్ట్రేలియాలో పర్యటించేందుకు కూడా తనకు వ్యక్తిపిలుపుండదని జగద్విఖ్యాత బ్యాట్స్‌మన్ శ్రీ మే తెలియజేశారు

భారత క్రికెట్ జట్టు పర్యటన సమాప్తి

అంపెరింగ్, విందులు గురించి ఘులాం విమర్శ

బాంబే (ప్ర, పెయింట్ కిట్స్), ఏప్రిల్ 24 నిన్న నిక్కడ విండ్సర్ అండ్ విథర్ట్ వరల్డ్స్ క్రికెట్ జట్టును ఓడించడంతో వెస్ట్ ఇండీస్‌లో భారత క్రికెట్‌జట్టు పర్యటన సమాప్తమైంది

భారతజట్టు మేనేజర్ శ్రీ ఘులాం అహమ్మద్ నిన్న ఒక గోష్ఠిలో మాట్లాడుతూ ఏ తరగతి క్రికెట్ పోటీలలోను, ముఖ్యంగా టెస్ట్ క్రికెట్ పోటీలో పాల్గొనకుండా ఇంటరియల్ క్రికెట్ సమాఖ్య బహిష్కరించాలని కోరాడు కంట్రాక్టర్ కు ప్రాణాపాయం తెచ్చిపెట్టే బంతి వేసిన గ్రిఫిత్ త్రోయర్ అని ఖండితంగా చెప్పారు

తమ పర్యటనలో అంపైరింగ్ ప్రమాణం సాధారణంగా వున్నదన్నారు

భారత ఆటగాళ్ళకు అధికంగా 'కాక్ టైల్' విందులు యివ్వడాన్ని కూడా ఆయన విమర్శించారు గంటల కొద్దీ ఫీల్డింగ్ చేసిన భారత ఆటగాళ్ళు ఇటువంటి విందులకు వెళ్ళి గంటల తరబడి నింతోవడం ఎంత క్రికెట్ గ్రహీంచదగు విన్నారు కాక్ టైల్ పార్టీ కని పెట్టినవారు హింసాభీకరులై వుండాలని చెప్పారు

కస్తూరి కప్ చతురంగ పోటీలు

మే 20 నుంచి

మద్రాసు, ఏప్రిల్ 24 కస్తూరి కప్ చతురంగ పోటీలను రాష్ట్ర చతురంగ సంఘం మే 20 వ తేదీనుంచి మద్రాసు మినర్వా టుటోరియల్ కాలేజీలో నిర్వహిస్తుంది

గుర్తింపబడిన టోర్నమెంటులు ప్రమాణం అందుకొన్న ఆటగాళ్ళు ఈ పోటీలలో పాల్గొనవచ్చు

మోటూరు సమితి మేళా ఉత్సవాలు

మంత్రి శ్రీ అప్పారావు ప్రారంభోత్సవం

గుడివాడ, ఏప్రిల్ 16 మోటూరు పంచాయితీసమితి మేళా ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ, అబ్కారీ శాఖలమంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు ప్రారంభోత్సవం చేశారు

సమితి అధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి, పంచాయితీ వైస్ ప్రెసిడెంటు, కిలారి కాయ గంగాధరరావు మేళా కమిటీ తరపున ఆదంట సత్యనారాయణ కోఆపరేటివ్ బ్యాంకు తరపున మూకల వెంకట అప్పారావు (మంత్రులకు) స్వాగతపత్రములు సమర్పించారు శ్రీ కిరణ్ ప్రసాద్ కంపోస్టు తయారుచేయుటలో ప్రథమ పంచాయితీగా ఎన్నికైన పోతునూరు పంచాయితీకి వ్యవసాయశాఖ తరపున షీల్డు బహుమతి ప్రదానంచేసారు శ్రీ యస్ ఆర్ అప్పారావు మాట్లాడుతూ, మోటూరు పంచాయితీనుండి జిల్లా ఆదర్శ పంచాయితీగా దూసాపొందిన దీనిని, ఇంతిగా కృషిచేసిన సరుకి అధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి అభినందనీయులని అన్నారు 40 కోట్ల జనాభా అభివృద్ధిలోకి రావాలి, వారి అవసరములు తీర్చాలంటే ప్రభుత్వం ఒక్కటే ఏమిచేయలేదు, దీనికి ప్రజా సహకారం చాలా అవసరం ప్రజలలో సమైక్యత, పరిపాలన దక్షత ఏర్పడాలి అప్పుడు ఈ పంచాయితీ రాజ్యం పూర్ణంగా సఫలీకృత మౌతుంది అన్నారు ప్రజలు లఘుపరిశ్రమల అభివృద్ధికి కూడ తోడ్పడి వ్యవసాయంతో పాటు వాటిని కూడా అలవరచుకోవాలన్నారు సభకు కాసవభ్యుడు శ్రీ పమిడిశ్వరరావు అధ్యక్షత వహించారు శ్రీ ఘంటా కృష్ణమూర్తి అంత్యాభివందనములతో సభముగిసింది (స్వ వి)

మోటూరు పంచాయితీ భవన ప్రారంభోత్సవం

గుడివాడ, ఏప్రిల్ 15: ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వై శివరామప్రసాద్ మద్యనిషేధ శాఖామాత్యులు మోటూరు పంచాయితీ భవనాన్ని నిన్న ప్రారంభించారు స్థానిక పంచాయితీ ఆఫీసు భవనమునకు గా శివరామ ప్రసాద్ ప్రారంభోత్సవం చేసారు అధ్యక్షులు మంత్రులకు స్వాగతం చెప్పారు బి డి వో శ్రీ కె చెలపతిరావు భవనపనిర్మాణమునకు 10000 రూ ఖర్చు అయిందని, అందులో 5000 పంచాయితీ భరించిందని చెప్పారు (స్వ వి)

ఏజెన్సీ ప్రాంతాలలో పంచాయితీలు

డిశంబర్‌లోగా ఏర్పాటు : ప్రణాళికలమంత్రి వెల్లడి

భద్రాచలం ఏప్రిల్ 21 : 1962 డిశంబరులోగా ఏజెన్సీ ప్రాంతాలలో పంచాయితీలు ఏర్పాటు చేయబడుతవని, అంతలోగా 1961 జనాభా లెక్కల మేరకు గ్రామాల గ్రూపింగు విషయమై నివేదికలు అందజేయవలసిందిగా అందుకు సంబంధించిన పంచాయితీ ఆఫీసర్లను కోరడమవుతుందని ప్రణాళిక మంత్రి డా చెన్నారెడ్డి చెప్పారు

ఈవిషయంలో ఏవైనా మార్పులుంటే తెల్పవలసిందిగా రాజకీయ పార్టీలను కూడా కోరడం జరుగుతుందని మంత్రి డా చెన్నారెడ్డి చెప్పారు

భద్రాచలంలో బీటివన్నయి, యింద్రకు కనెక్షన్లు యిచ్చే పథకం విషయమై అడుగగా, అందుకు సంబంధించినవారితో మాట్లాడి ఏదాది పొడవున నీరు సరఫరా చేసేట్లు చూస్తానని మంత్రి చెప్పారు (స్వ వి

శ్రీ కె సి పి నాయుడు

విజయవాడ, ఏప్రిల్ 9 : సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె సి పి నాయుడు యిలా తెలియజేస్తున్నారు

సికింద్రాబాద్ కంటోన్మెంట్ కమ్యూనిస్టుపార్టీకి నేను రాజీనామా యిచ్చి సైంటిఫిక్ రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీలో చేరానని మార్చి 27 వ మీ పత్రికలో ప్రచురించిన వార్త నత్యదూరమైనది సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియా కమ్యూనిస్టు పార్టీలో నాకు సభ్యత్వము యింకా ఉంది సైంటిఫిక్ రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీతో నా కెలాంటి సంబంధములేదు"

3 ఏండ్లు ఒకేచోట ఉన్న టీచర్లబదిలీ

కాకినాడ మున్సిపాలిటీ తీర్మానం

కాకినాడ ఏప్రిల్ 20 : మునిసిపాలిటీ ఆధీనంలోని పాఠశాలల్లో ఒకే స్కూలులో మూడు సంవత్సరములకు పైన పని చేస్తున్న ఉపాధ్యాయులను మరొక స్కూలుకు బదలాయింపు చేయాలని స్థానిక పురపాలక సంఘం గత 16 వ తేదీ జరిగిన అత్యవసర సమావేశంలో తీర్మానించింది సమావేశానికి కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ దేవిశెట్టి చలపతిరావు అధ్యక్షత వహించారు

పైవిధంగా టీచర్లను బదిలీ చేయుటకు శ్రీమతి చింతా పార్వతీదేవి ప్రవేశపెట్టిన తీర్మానంపై వోటింగ్ జరుగగా అనుకూలంగా 17 వ్యతిరేకంగా 6 వోట్లు వచ్చాయి

1962—63 లో రాజమండ్రిలోని శ్రీ రామకృష్ణ మిషన్ పంపకము రు 240 విరాళ మిచ్చుటకు కౌన్సిల్ ఆమోదించింది నగర పారిశుధ్యము సరిగా లేదని మున్సిపల్ ఆరోగ్యశాఖ సిబ్బంది యీ విషయములో శ్రద్ధ చూపాలని సమావేశము కోరింది ఒక్కొక్క పనికి సుమారు రు 1500 ఖర్చు అయ్యే రోడ్లపనులను ఎనిమిదింటిని కమిటీ నామినేట్ చేసిన కంట్రాక్టర్లకు యిచ్చుటకు కౌన్సిల్ ఆమోదించినది పెండర్లు పిలవాలన్న ప్రతిపక్ష సభ్యుల సూచన తిరస్కరింపబడినది

ఆస్తిపన్నుల వసూలు

ఆస్తి పన్నుల మొత్తం ఆదాయం రు 10 లక్షల 50 వేలు అయితే మున్సిపల్ సిబ్బంది రు 985000 లు మాత్రమే పనులు చేసింది కోర్టు యిచ్చిన విలువుదల ఉత్తర్వు, సాధారణ ఎన్నికల కారణంగా పన్ను వసూలు మొత్తము ఈ ఏడు తగ్గిపోయినదని కమిషనర్ శ్రీ కామ్యూల్ అన్నారు (స్వ వి)

ఉపాధ్యాయ సిబ్బంది కోర్కెలు

ప్రభుత్వానికి శాసనపరిషత్ ప్రతినిధుల విజ్ఞప్తి

విజయవాడ ఏప్రిల్ 10 శాసనంలో కరువుభత్యంకలిపి రూపొందించిన కొత్త జీతపట్టు స్కేళ్లలో తమ జీతాలు నిర్ణయించేటప్పుడు రు 5, లేదా ఒకయింక్రిమెంటు-ఈ రెంటిలో ఏది ఎక్కువైతే అది కలపాలన్న టీచర్లు, తితిరర సిబ్బంది కోర్కెను రాష్ట్ర ప్రభుత్వం బుట్టదాఖలా చేసినందుకు శాసన మండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు బి పి రాఘవాచారి, డి వి సుబ్బారావు శాస్త్రి, ఆర్ రామకృష్ణయ్య, పి శ్రీరామమూర్తి గార్లు తమ విచారాన్ని వెలిబుచ్చుతూ నేడొక ప్రకటన చేశారు

జీతపట్టు స్కేళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంక్రింద పనిచేసే ఉద్యోగుల కంటే ఉపాధ్యాయాది సిబ్బంది చాలా తక్కువ పట్టాలలో వున్నారని, ముఖ్యమంత్రి ఈ విషయంలో స్వయంగా కల్పించుకొని క్రింది మూడు కోర్కెలకు అనుగుణమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నామని ప్రకటనలో పేర్కొన్నారు

కోర్కెలు (1) రు 5 లేదా ఒక ఇంక్రిమెంటు-ఈ రెంటిలో ఏది ఎక్కువయితే అది వచ్చేట్లుగా ప్రతి ఉద్యోగి జీతమును కొత్త స్కేళ్లలో నిర్ణయించాలి (2) గత ఒక సంవత్సరంగా జీవన వ్యయం పెరిగి దృష్ట్యా, తక్కువ జీతం ఉద్యోగులందరికీ సమానంగా రు 5 చొప్పున అదనపు కరువు భత్యాన్ని యివ్వటం (8) జీతంలో కరువు భత్యాన్ని విలీనంచేసే పథకంక్రిందకు రాని తెలంగాణా జీతపుస్కేళ్ళకు కూడా సవరణ చేసి స్కేళ్లను రూపొందించడము

పాఠశాలోపాధ్యాయ సంఘం

కాకినాడ, ఏప్రిల్ 24 శ్రీకాకుళం జిల్లా కాకినాడ సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘము శ్రీ బి పట్టాభి పట్టాభి కులు అధ్యక్షతన సమావేశమై శ్రీయుతులు సి హెచ్ సూర్యనారాయణ (అధ్యక్షుడు), సి హెచ్ తిరుపతిరావు (ఉపాధ్యక్షుడు), కె అప్పన్న (కార్యదర్శి), ఎస్ కృష్ణమూర్తి (సహ కార్యదర్శి) మరియు 19 మంది సభ్యులతో కూడిన కార్యవర్గమును ఎన్నుకున్నది

కీ॥ శే॥ అంబేద్కర్ జయంతి

పోంపేట ఏప్రిల్ 18 : పోంపేట తాలూకా పూరిహుజవ సంఘాధ్యక్షుడు కీ॥ శే॥ డా॥ అంబేద్కర్ 71 వ జన్మదినోత్సవాలు పాటుపడ, పోంపేట గ్రామములో తేదీలు 14, 15 తేదీలలో జరిగినవి పోంపేటలో జరిగిన సభకు ప్రిన్సిపల్ జిల్లా ముప్పలు శ్రీ పి గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు స్థానిక హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ డి వి ఎస్ నారాయణమూర్తి, శ్రీయుతులు పూరాడ సత్యాసిరాజు, గోడా పరమేహము, ఖజాంచి వెంకటరావు ఎస్ ప్రసాదరావుగార్లు డా॥ అంబేద్కర్ చేసినసేవను ప్రశంసిస్తూ, షెడ్యూల్డ్ జాతుల అభివృద్ధికి వారొనరించిన అనిరత కృషి అయనకు చరిత్రలో శాశ్వత స్థానము చేకూర్చినదన్నారు

పారవ గ్రామంలో జరిగిన సభకు శ్రీ అప్పన్న పాణిగ్రాహి అధ్యక్షత వహించగా సర్వశ్రీ గొడు లచ్చన్న, ఎ కనకయ్య, కొత్తపల్లి పరమయ్య గార్లు మాట్లాడారు

రాష్ట్రవార్తలు

దుగ్గిరాలలో కేంద్ర గిడ్డంగి వారోత్సవం

దుగ్గిరాల ఏప్రిల్ 18 స్థానిక కేంద్ర గిడ్డంగి వారోత్సవాలకు కొనసాగుతున్నవి సభ్యుడు శ్రీ ఎల్ లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎన్ వెంకటరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు శ్రీ ఎ లలిత ప్రసాదరావు స్వాగతి పలికారు ప్రజలకు గిడ్డంగిలో ఏర్పాటు చేయబడిన శాస్త్రీయమైన పరికరములను చూపించారు శ్రీ బి సత్యనారాయణరావు (ఎం ఎల్ సి) తదితర అధికారులు ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో పాల్గొన్నారు

గిడ్డంగి నిర్వహణాధికారి శ్రీ ఎ ఆమల్ రాజ్ వందన సమర్పణ చేస్తూ, గిడ్డంగిని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజల సహకారాన్ని అర్థించారు (స్వ వి)

నిడుబ్రోలులో ఫైర్ స్టేషన్ ప్రారంభం

నిడుబ్రోలు, ఏప్రిల్ 21 అగ్నిప్రమాదాలు సంభవించే కాలములో తుంజే శాశ్వతిక ప్రాతిపదికపై నిడుబ్రోలులో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మంజూరుచేసింది స్థానిక పంచాయితీ ఆధ్వర్యమున జరిగిన సభలో జిల్లాఅగ్నిమాపక సేవాదళాధికారి శ్రీ జగదీశ్వరరావు ఈ ఫైర్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం చేశారు సభకు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పి శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

తూ గో జిల్లా ముఖ్య సేవకుల సదస్సు

కాకినాడ, ఏప్రిల్ 22 : తూర్పు గోదావరిజిల్లా ముఖ్యసేవకుల సదస్సు గత 15 వ తేదీన కలెక్టరు శ్రీ ఎస్ ఆర్ రామమూర్తి అధ్యక్షతన జరిగినది జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ పాటిరామస్వామి సదస్సును ప్రారంభించారు సమావేశకర్త శ్రీమతి కృష్ణకుమారి సదస్యులకు స్వాగతంచెప్పగా

శ్రీయుతులు పాటిరామస్వామి, బి జి ఎస్ పాత్రుడు పటరాజన్ (సంఘ అధ్యక్షులు డిప్యూటీ డైరెక్టరు) గారు కలెక్టరు ప్రసంగించారు

అనకాపల్లి రేటుపేయర్ల సభ

అనకాపల్లి, ఏప్రిల్ 16 అనకాపల్లిలోని పన్ను చెల్లింపుదార్ల సమావేశం శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి (ఎం ఎల్ ఎ) అధ్యక్షతన నిన్న జరిగింది

జనరల్ రివిజనుపేరుతో పెంచిన యిళ్లపన్నులు చెల్లింపలేని విధంగా వున్నవని, ఈ అక్రమపన్నుల విధానాన్ని గూర్చి ప్రభుత్వందృష్టికి తెస్తామని శ్రీ కె గోవిందరావు (ఎం ఎల్ ఎ) అన్నారు శ్రీయుతులు జి రమణయ్య శాబు, బి కామేశ్వరరావు గార్లు పుస్యసించారు

పన్నుల విషయంలో ప్రజాందోళనను తొలగించుటకు కొత్తపన్నులు పూర్తిగా రద్దుచేస్తూ, పన్నుల విధానంలోను మున్సిపల్ పాలక విధానంలోను సంస్కరణవిధానం ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభ తీర్మానించింది (స్వ వి)

సినిమాలు

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8 మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

శుక్రవారం, ఏప్రిల్ 27

హైదరాబాదు (ఎ)
(405 4 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని పెదతిరుమాలాచార్య వచన గేయాలు 6 55 కార్యక్రమ వివరణ 7-15 గాంధీమార్గము 7 30 బి ఆర్ భవన్ 8-15 హిం బా 8 30 ప్రసార సమాప్తి

మ॥ 12 30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1 స్త్రీ సంసారి (హిందీ) 1-30 బి ఎ సుపాలే సితారే 2 బి బలే 2 10 ఉ బా 2-20 బి బలే 2-30 వాతావరణ సూచన

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం బా 6-15 ఉరూలో కార్యక్రమం 7-15 గాంధీపద్ (హిందీ) 7-30 కర్నాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9 15 ఉ బా 9 30 నాటిక (విజయవాడనుండి రిలే) 9 45 సుగం సంగీత్ మధుబాలజాకేరీ 10 00 బి ఎ సుపాలే సితారే 10 15 బాపూరావ్ ఖయాల్ 10 30 ప్రసార సమాప్తి

హైదరాబాదు (బి)
(60 12 మీటర్లు)

ఉ॥ 6 30 ఎ బలె 7-45 ప్రసార సమాప్తి

(42 02 మీటర్లు)

8 ఎ బలె 8 45 ప్రసార సమాప్తి

(42 02 మీటర్లు)

మ॥ 12 30 ఎ బలె 1-00 స్రీ రామకృష్ణ అయ్యర్ 1-30 ఎ బలె 2 బి ఆర్ భవన్ 2 30 వాతావరణ సూచన

(60 12 మీటర్లు)

సా॥ 6 ఎ బలె 6 15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30ఎ బలె 9 15 ధ్వని నీహారిక వాద్య సంగీతము 9-30 ఎ బలె 10 30 ప్రసార సమాప్తి

విజయవాడ

(857 1 మీటర్లు)

ఉ॥ 6 30 శుభోదయం 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 6 55 ప్రసార బులేటిన్ 7-15 గాంధీమార్గము (హైదరాబాద్ నుండి రిలే) 7 30 హైదరాబాద్ బలె 8-15 హిం బా 8 30 ప్రసార సమాప్తి

మ॥ 12 30 కార్మికుల కార్యక్రమం 1-00 చిత్రపు పత్యాదేవి 1-30 కదంబం 2-00 వాతావరణ సూచన

సా॥ 6 00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం బా 6 15 గ్రామస్థుల కార్యక్రమం : స్త్రీల కార్యక్రమం 7 15 గ్రామస్థుల కార్

ఉస్మానియా విశ్వవిద్యాలయం: ఎం. బి. బి.ఎస్; బి. డి. ఎస్. ఫలితాలు

హైదరాబాద్ ఏప్రిల్ 24 — ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు 1962 మార్చిలో నిర్వహించిన యం బి బి. ఎస్ బి డి ఎస్ పరీక్షలలో ఈ క్రిందివారు ఉత్తీర్ణులైనారు

యం బి బి ఎస్ ఫస్ట్

ప్యాసు: 8 4 5 7 10 18 15 16 17 19 20 22 టు 26 32 38 టు 43 49 50 53 టు 57 62 65 69 70 71 74 76 79 టు 82 99 100 03 టు 05 07 10 18 14 16 19 20 23 24 26 టు 32 36 39 40 43 (అశాటమోలో (ప్రతిభ) 44 46 57 62 64 65 69 72 73 77 79 టు 87 90 96 97 (అశాటమోలో (ప్రతిభ) 218 19 20 21 24 25 30 33 34 35 45 48 60 67 76 77 79 88 89 90 95 96 308 13 15 18 21 23 26 27 (అశాటమోలో (ప్రతిభ) 33 34 35 37 41

పరీక్ష పూర్తి చేశారు 88 టు 91 94 టు 97 148 149 150 204 205 206 208 210 240 241 242 244

అశాటమిలో మాత్రం: 8 21 27 29 30 31 44 46 47 63 66 67 68 78 86 87 98 106 08 09 11 33 34 35 37 38 41 45 47 53 54 56 59 66 67 68 70 71 74 75 88 89 91 92 93 95 200 01 03 12 14 15 17 18 27 29 31 32 36 37 38 46 47 52 టు 56 58 61 65 73 75 78 82 83 85 91 92 97 98 301 03 07 09 16 25 31 36 39

ఫిజియాలజీలో మాత్రం: 33 36 48 60 73 236 259 294

యం బి బి ఎస్ సెకండు

ప్యాసు 346 347 348 (ఫారెన్సిక్ మెడిసిన్‌లో (ప్రతిభ) 349 351 353 354 359 362 367 369 375 376 377 379 టు 383 385 389 390 391 412 టు 426 428 429 431 టు 435 441 టు 445 450 టు 403 407 409 టు 463 467 493 496 5 టు 500

పరీక్ష పూర్తి చేసినవారు 397 398 400 01 04 06 07 08 10 11 36 టు 40 73 74 75 77 79 82 84 86 88 టు 92 503 06.

ఈ క్రిందివారు వారినంబరుకు ఎదురుగా ఇచ్చిన గ్రూపు లేదా గ్రూపులలో ప్యాసయినారు

గ్రూపులేదా గ్రూపునంబర్లు 344-1, 3. 345-1, 2, 3 350-1, 2, 3 352-2, 3 355 2 356 357-1 2 3 358-1, 3, 4 361-1, 3, 4. 363-1 3 4 364 1, 3, 4 365-1 3, 4 366 1, 3, 4 368-1, 3, 4 370-1 371-3 372-1, 2, 3 373 1, 2, 4 374 4 378-1 3, 4 386 1, 2, 3. 387-1 2 3 388-1, 3 392-1, 3, 4 393-4 395-3, 4 396 3 399 4 427 1 3 4, 430-2 3, 4 446 1 3 4 448-1, 4 449-1, 3, 4 454 3 4 455-1 3 456-1, 3, 4 458-1, 4 461 1, 3, 4 462 465 466 471, 501 గ్రూపు 1 లో మాత్రం 469 1, 3 472-3 4. 494-1 3 4

గ్రూపు 1 మెటీరియా మెడికా ఫార్మకాలజీ

గ్రూపు 2 పాథాలజీ బాక్టీరియాలజీ

గ్రూపు 3 ఫారెన్సిక్ మెడిసిన్

గ్రూపు 4 పోస్టల్ మెడిసిన్, ప్రసూతి శాస్త్రం

యం బి బి యస్. ఫైనల్

పాసు —607 08 09 11 12 13 16 టు 21 23 24 27 28 30 31 35 39 40 41 48 టు 49 52 టు 55 57 59 63 టు 67 69 71 72 95 96 600 02 టు 12 14 21 టు 24 27 28 31 40 45 50 టు 54 56 58 77 78 80 టు 83 87 88

పరీక్ష పూర్తి చేసినవారు —578 టు 81 83 85 టు 93 615 టు 19 59 60 టు 67 69 టు 75 91 92 93

బి డి ఎస్ ఫస్ట్

ప్యాసు 1 టు 4 6 7 8 10 11 13 16 18 20 21 23 టు 26 29 30 31 33 34

పరీక్ష పూర్తి చేసినవారు 35 36

అశాటమిలో మాత్రం ప్యాసు 13 27 32

ఫిజియాలజీలో మాత్రం ప్యాసు 13 23 28

బి డి. ఎస్ సెకండ్

ప్యాసు 41 41 42 44 49

పూర్తి చేసినవారి నంబర్లు: 54 55 57

ఈ క్రిందివారు వారి నంబరు కెదురుగా ఇచ్చిన గ్రూపులో ప్యాసయినారు

నంబరు - గ్రూపులు 38-1,2 4,5, 39 3 43-2 45 2,3,4 5 46-4, 47 3 5, 48-1 2,3 4, 50-1,5 51 2 53-4 5 58 3

గ్రూపు 1 జనరల్, డెంటల్ ఫార్మకాలజీ - గ్రూపు 2 జనరల్ పెథాలజీ గ్రూపు 3 ఓరల్ అశాటమీ - గ్రూపు 4 క్లినికల్ డెంటల్ సర్జరీ గ్రూపు 5 ప్రొస్థెటిక్ డెంటిస్ట్రీ

బి డి యస్ థర్డ్

ప్యాసు 59 టు 63

(3 నంబరు అధిక్రమ మెడిసిన్ సర్జరీ డెంటల్ జూరిస్ప్రుడెన్సులో ప్యాసైనారు.

గోవాపై భారత చర్య

స్వంతగదిలో ప్రవేశించటం వంటిదేనని ఇందిరాగాంధి

టొరంటో ఏప్రిల్ 24 ఇటీవల గోవాపై భారతగైళ్ళు చర్య స్వంతిగాగుడు తన గదిలో ప్రవేశించటం వంటిదేనని శ్రీమతి ఇందిరాగాంధి గత రాత్రి ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో అభివర్ణించారు శ్రీమతి గాంధి ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు

'మా చర్యను అక్కడి ప్రజలు దండయాత్రగా పేర్కొన్నారు గాని మీ స్వగృహంలో ప్రవేశించటం దొంగతనం అవుతుందా' అని ఆమె ప్రశ్నించారు

గోవా విముక్తి ఉద్యమం కమ్యూనిస్టు సహాయాన్ని కోరుతారని పెదిరించిన తరువాతనే భారతదళాలు గోవాలో నడిచాయనీ, విముక్తి ఉద్యమం పెచ్చు పెరిగి అక్కడి పోర్చుగీసువారందరినీ వధించే స్థితికి రాకటంవల్ల తప్పనిసరిగా భారతదళాలు గోవాలో ప్రవేశించాయనీ శ్రీమతి గాంధీ అన్నారు

గోవా విముక్తి ఉద్యమానికి సహాయపడటానికిగాను ర్ వేలమంది భారతీయులకు కాయకర్త్వం వహించి తమను గోవాలోకి వారిని నడిపించవలసిందిగా కోరారనీ తన పితి భారతప్రభుత్వాన్ని చీకాకుపరుస్తుందేమో అనే యోచనలో తానండిగా 'మీరు కోరుకుంటే కమ్యూనిస్టులు సహాయం చేస్తారు' అనే ప్రతిపాదన తనకు విసవచ్చిందనీ ఈ సందర్భంగా ఆమె వివరించారు

రాధాకృష్ణన్ జకీర్ హుస్సేన్‌ల అభ్యర్థిత్వాలు

బలపరచటానికి కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24, రాష్ట్రపతి పదవికి డా॥ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి డా॥ జకీర్ హుస్సేన్ అభ్యర్థిత్వాలను బలపరచాలని కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి నేటి సమావేశంలో నిర్ణయించింది

నేడు జరిగిన జాతీయసమితి రెండు రోజుల సమావేశంలో ఎన్నికల సమితి కొనసాగింది

తొలిరోజు సమావేశంలో ఎన్నికల మీద పూర్తి కాగలదనీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్నిక ముగ్గురు విషయం అతిరువాతి చర్చకు తీసుకోగలరనీ తెలుస్తున్నది

నేటి సమావేశంలో ఈ దిగువవారు గాలు న్నారు శ్రీయుతులు హరికిషన్ సింగ్ సుర్జీత్ కార్యదర్శి, కె రామమూర్తి (ఆంధ్రప్రదేశ్) ఎస్ జి సర్దార్ జాన్ మహేంద్ర ప్రసాద్ జి నాగిరెడ్డి కె రామారెడ్డి (బీహార్) ఎం ఆర్ వెంకటరామన్ (తమిళనాడు) రాజశేఖరరెడ్డి (ఆంధ్రప్రదేశ్) పి కె వాసుదేవన్ (కేరళ) (న్యూఢిల్లీ) ప్రమోద్ దాస్ గుప్తా (బెంగాల్) కంబుద్రిపాడి (కేరళ)

ఏప్రిల్ 16 వరకూ 344 ఎన్నికల పిటిషను

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 ఇటీవల సాధారణ ఎన్నికల సందర్భంగా ఈ తేదీ 844 ఎన్నికల ఎటిషన్లు ఏప్రిల్ 16 వ తేదీవరకూ దాఖలు అయినవనీ ఇందు 504 దరఖాస్తులు కాపనసభ ఎన్నికలకూ, 40 దరఖాస్తులు పార్లమెంటరీ నియోజకవర్గాలకూ సంబంధించినవి కేంద్ర న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ హజర్నవిస్ నేడు రాజ్యసభలో శ్రీ బి రెడ్డిరాయ్‌కి వ్రాతపూర్వకంగా తెలియచేశారు

అంతరంగిక సిబ్బందికి రాజేంద్రప్రసాద్ కానుకలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి భవనంలో తమ సిబ్బంది లోని సుమారు 300 మందికి కానుకలు నిచ్చారు

రాష్ట్రపతి ఒక్కొక్కరి యోగక్షేమాలను విచారించి తమ జ్ఞాపకార్థం కానుకలందచేశారు

రాష్ట్రపతి అంతరంగిక సిబ్బంది పత్నులు తమ పంతికాలతో కూడిన ఒక పెద్ద పండ్రేటను బహూకరించారు

డా॥ ప్రసాద్ తమ సిబ్బందికి పండ్ల పళ్లాలు పతకాలు తమ పంతికంకల ఛాయాచిత్రాలు మున్నగునవి బహూకరించారు కానుకలందుకున్నవారిలో గూర్ఖాసిబ్బంది, పత్నులు, అస్వస్థత సమయంలో రాష్ట్రపతికి చికిత్స చేసిన వైద్యులు కూడా వున్నారు

డా॥ ప్రసాద్ మే 18 వ రాష్ట్రపతి పదవి విరమించనున్నారు.



సింగపూర్ ప్రధాని శ్రీ లీ క్వాన్ యూ నతినమేతంగా మొన్న 23 న భారత రాజధానికి వచ్చారు వీరు ప్రభుత్వఅతిథులుగా మూడురోజు లుంటున్నారు



బ్రిటన్‌లో భారత హైకమిషనరి గా నియమితులైన మాజీ న్యాయమూర్తి శ్రీ దాగ్లా

దేశ పరోగవన సందేశాల వ్యాప్తి

పత్రికల సహాయానికి శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 దేశ పునర్నిర్మాణ, పురోగమన సందేశాలను భారతదేశంలోని మారుమూలలకు కూడ వ్యాపింపచేయటంలో కేంద్రసమాచార, ప్రసారశాఖల మంత్రి, శ్రీ బి గోపాలరెడ్డి నేడు వార్తాపత్రికలతో సంబంధమున్న ప్రతి ఒక్కరి సహకారాన్ని అభ్యర్థించారు

వార్తాచిత్రాల కెమెరామెన్ సంఘం తమ గౌరవార్థం జరిపిన విందులో శ్రీ రెడ్డి ప్రసంగించారు

పత్రికలు అతిముఖ్యమైన పాత్రను నిర్వహిస్తాయని అవి పార్లమెంటులో ప్రతికూలపక్షం ఎంతముఖ్యమో అంతముఖ్యమైనవని వారన్నారు పత్రికలు చేసే నిర్మాణాత్మక విమర్శ పదా అభ్యర్థింపబడుతుందని పత్రికల వారికెట్టి కష్టం కలిగినా వారు తనువదచ్చి వచ్చునని వాటిని పరిష్కరించటానికి తాము కార్యానుసారం పాటుపడుతామని శ్రీ రెడ్డి హామీనిచ్చారు

పెక్కుమంది నిరక్షరాస్యులు కల భారత్ వంటి దేశంలో శ్రవణ-దృశ్య ప్రచారం అవసరమని వారు పేర్కొన్నారు

నాగార్జున సాగర్ ఎడమకాలవ త్రవ్వకం

శ్రీ మందుముల పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 24 భూగర్భపుమంత్రి శ్రీ మందుముల నరసింగరావు నాగార్జున సాగర్ ఎడమకాలవ త్రవ్వకములో భారత్ సేవక్ సమాజము జరుపుతున్న కృషిని ఈ నెల 21, 22 తేదీలలో పరిశీలించారు

భారత్ సేవక్ సమాజము పక్షాన ఎడమకాలవ 65-66 67 మైళ్లలో 22 లక్షల రూపాయల విలువగల త్రవ్వకము పని జరుగుతోందన్నారు, 14 వ మైలు దగ్గర వరదనీటిని మళించే భూగర్భ వ్యారనిర్మాణాన్ని గూడ సమాజమే నిర్వహిస్తోందని చెప్పారు మిదియాలగూడా, హుజూర్‌నగర్ తాలూకాలలో కొన్ని గ్రామాలను వారు చూచివచ్చారు ఇదివరలో భారతసేవక్ సమాజము 20 లక్షల రూపాయల విలువగల పనిని ఎడమకాలవ 11 13-21 41 42 మైళ్లలో చేసిందనీ ఇప్పుడు జరుగుతున్న పనితో కలుపుకొని మొత్తము 42 లక్షల విలువగల పని ఈ సమాజము తెలంగాణా ప్రాంతాన నిర్వహించి వదవుతున్నదన్నారు

శ్రీ నరసింగరావు మొన్న ఇబ్రహీంపట్నంలో లోక్ కార్యక్షేత్రము అన్వేషణ జరుగుతున్న భారత్ సేవక్ సమాజము కృషినిగూడా పరిశీలించారు

ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక్ సమాజ నేతృత్వాన్ని స్వీకరించవలసిందిగా శ్రీ నరసింగరావును కేంద్రమంత్రి శ్రీనందా అర్థించినట్లున్నూ అది వారి పరిశీలనలో వున్నట్లున్నూ తెలుస్తోంది.

అణ్వాస్త్ర పరీక్షలవల్ల కొత్త లోహాల ఉత్పత్తికి వీలు

అమెరికన్ శాస్త్రవేత్త సిద్ధాంతం

వాషింగ్టన్ ఏప్రిల్ 23 అణ్వాస్త్ర పాటవపరీక్షలవల్ల ఇనుము మొదలైన సాధారణ పదార్థాల నుండి కూడ కొత్త లోహాలూ, తదితర ప్రయోజనకర ద్రవ్యాలూ లభించగలవని అమెరికా అణుశక్తి సంస్థకు చెందిన మాజీ సభ్యుడు డా॥ విలియార్డ్ ఎఫ్ లిబ్బీ నేడు చెప్పించారు

అణ్వస్త్ర పరీక్షల ఫలితంగా ఏర్పడే 500000 అణ్వాస్త్రియర్లు పీడనలో పడ్డ పదార్థాలు కొన్ని కొత్త లోహాలవంటి పదార్థాలు కనుక యింకా తెలియని లోహాలుగా మారవచ్చునని ఆయన అన్నారు

విపరీతమైన పీడనశక్తిలో లోహం ద్రవంగా కరిగిపోతుందనీ అ తరువాత ఒక్కటుగాంలో పదార్థాలు కొత్త లోహంగా మారిపోగలదనీ ఆయన అన్నారు

డా॥ లిబ్బీ నోబెల్ బహుమానం గ్రహించిన శాస్త్రవేత్త

అణు ప్రేలుళ్ళ సహాయంతో వజ్రాలను ఇంకా చవకగా ఉత్పత్తి చేసే అవకాశం ఉండవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు

లంచాలు తీసుకున్న రష్యన్ అధికారులు

ఖైదు శిక్షలు, ఆస్తులు జప్తు

మాస్కో, ఏప్రిల్ 25 తాజికిస్తాన్ రాజధాని నగరమైన దుచాంబే (పెనుకటి స్టాలినాబాద్) గృహనిర్మాణ కోసం నిధులను లంచాలు తీసుకున్నందుకు గాను తొమ్మిదిమంది సోవియట్ తాజికిస్తాన్ ఉద్యోగులకు 4-10 సంవత్సరాల మధ్య ఖైదుశిక్షలు పడ్డట్లు తెలియవచ్చింది వారి ఆస్తిపాస్తులను గూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది

"కమ్యూనిస్టు తాజికిస్తాన్" అనే పత్రిక ఏప్రిల్ 22 న యీ వార్త ప్రకటించింది

ఈ అధికారులలో దుచాంబే కార్యవర్గ సంఘం అధ్యక్షుని కుమారుడు జనరల్ కోర్టీకు అందరికంటె పెద్ద శిక్ష 10 సంవత్సరాలు పడ్డది.

సెషన్సులో సయ్యద్ బిన్ ఆలీ విచారణ

మూడవ నగర మాజిస్ట్రేటు వుత్తర్వు

హైదరాబాద్, ఏప్రిల్ 25:— సయ్యద్ బిన్ ఆలీని సెషన్సు విచారణకు పంపుమా ఐ పి సి 307, 353 కిక్రింద మూడవ నగర మాజిస్ట్రేటు శ్రీ యాదగిరిరావు వుత్తర్వు చేశారు

అరెస్టుకాకుండా తిప్పించుకొనుటకు సయ్యద్ బిన్ ఆలీ ఇన్‌స్పెక్టరు శ్రీ పుల్లారెడ్డి జాయకుడు గావున్న బృందంపై తుపాకి కాల్చినట్లు ప్రాసిక్యూషన్ వారు నేరారోపణ చేశారు నేరస్థులు నిర్దోషులని చెప్పకున్నాడు

రాగితీగెల చోరీకి ఆరునెలలు శిక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 25 రాగి తీగెను దొంగలించి నందుకు గాను నిన్న ఆరవ నగర మేజిస్ట్రేటు శ్రీ ఐ రామనారాయణరెడ్డి జాయలు, బలరాం అనే వారికి ఆరునెలల శిక్షవిధించారు

ఈ నేరస్థులకి మూడవ నగర మాజిస్ట్రేటు శ్రీ యాదగిరిరావు మూడు నెలలు శిక్షవిధించి వున్నారు కిరిమీద మొత్తము 11 శిక్షలు అనుభవిస్తున్నారు

జంటనగరాల్లో విద్యుత్ స్తంభాలనుండి రాగి తీగెను తస్కరించినట్లు వీరిపై ప్రాసిక్యూషన్ వారు నేరారోపణ చేశారు

ప్రయివేటు రంగంలో ఇనుము వుత్పత్తి

త్వరలో లైసెన్సులు జారీ శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 ప్రయివేటు రంగంలో మరికొంత దుక్క ఇనుము వుత్పత్తి త్వరలో లైసెన్సు యివ్వటానికి ప్రభుత్వం వుద్దేశిస్తున్నదని కేంద్ర వుక్కు, భారీ పరిశ్రమలమంత్రి, శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో వెల్లడించారు

ఈ ఇనుము వుత్పత్తి ప్రాంతీయ విస్తరణను ప్రోత్సహించటానికి ప్రాధాన్యంగా దారిలో ముడిఇనుము, బొగ్గులను పొదుపుమైనంత ఎక్కువగా వినియోగించేయటానికి, తృతీయ ప్రణాళిక ముగిసే నాటికి వుక్కు కర్మాగారాలలో గాలివేరే యూనిట్లలో సమారు 8 లక్షల టన్నుల ఇనుము వుత్పత్తిని పెంచటానికి ఈ చర్య తీసుకోబడుతున్నదని వారు తెల్పారు.

క్రింది నేడు చివరకు ప్రయివేటు రంగంలో ఇనుము వుత్పత్తికి 9 సంస్థలకు అనుమతివ్వబడినట్లు వారు తెల్పారు వాటిలో మహారాష్ట్రసంస్థ కివ్వబడిన లైసెన్సు మార్చి 31 లో రద్దు చేయబడింది మద్రాసు, కలకత్తా సంస్థలకు లైసెన్సులు తిరిగి పొడిగింపబడుతున్నాయి

"బిజిలీఖోలో బోర్ పానీదే"

కమ్యూనిస్టుల నాయకత్వాన ప్రదర్శనలు

హైదరాబాద్ ఏప్రిల్ 25 కమ్యూనిస్టు అధీన కార్మిక సంఘానికి చెందిన 1500 మంది నిన్న సాయంత్రము ప్రధానమైన వీధులగుండా "బిజిలీఖోలో బోర్ పానీదే" అని నినాదాలు చేసుకుంటూ ప్రదర్శనం చేశారు

అజామాబాద్ పారిశ్రామిక ప్రాంతం నుండి బయలుదేరిన ఈ ఊరేగింపు ప్రకాశ్ గిరిజీ కోఠీవద్ద అంతమైంది కార్మిక నాయకులు శ్రీ యస్ సత్యనారాయణరెడ్డి శ్రీ మహేంద్ర ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించారు

కోఠీనగర బహిరంగసభ జరిగింది విద్యుత్, బొగ్గుకొరతి తొలగించ కోరుతూ తీర్మానాలు చేశారు

ఆస్తికోసం మనుమని హత్య

హైదరాబాద్ ఏప్రిల్ 25 భూమిని వాటాలేకుండా చేసే నిమిత్తము జహీరాబాద్ తాలూకా అమీరాబాద్ గ్రామంలో రాత్రి, పినతండ్రి కలిసి 8 ఏళ్ళ బాలుని హత్య చేసినట్లు ఈ వారం ఇక్కడ తెలిసింది

భూమిపంపిణీకి పుర్రవాడు అడ్డంగా వున్నాడని చెప్పి తాత సంగారెడ్డి అతని కొడుకు పుర్రవాడిని అంతం చేయుటకు పుర్రవన్నట్లు తెలుస్తున్నది

సంగారెడ్డిని, అతనికొడుకునూ అరెస్టు చేశారు గ్రామంలో సంచలనము కలిగించిన ఈ హత్యకూర్చి ఇంకా దర్యాప్తు సాగుతోంది

ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాకుల మహాసభ

హైదరాబాదు, ఏప్రిల్ 25 ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాకుల మహాసభ సందర్భమున వచ్చేనెల ఇక్కడకు రానున్న శ్రీమతి ఇందిరాగాంధీకి స్వాగతము ఇచ్చుటకు అల్పసంఖ్యాకుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పి హెచ్ పోచయ్య ఏర్పాట్లు అన్నింటినీ పూర్తి చేశారు కార్యక్రమంలో శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గము అభినందన బహిరంగసభకూడా వుంది.

అమెరికా రోదసీ నౌక త్రిగతి

కేప్ కెనావెరాల్, ఏప్రిల్ 25 — చంద్రమండలానికి సరిపెట్టి అమెరికా ప్రయోగించిన రేంజర్ - 4 రోదసీ నౌకలో అంతరిక్ష అంతా పోయింది చిన్న రేడియో ట్రాన్సిస్టర్ మటుకు పని చేస్తున్నది నౌక గతి తెలుసుకొనడానికి మిగిలిన పొద్దాం ఇదొక్కటే

రోదసీనౌక ఇంకా చంద్రమండలం వైపుగా పయనిస్తూనేవున్నది, చంద్రుని సమీపభాగంచేరి అది ఛిన్నాభిన్నమై పోవాలి లేదా సరితిప్పి చంద్రుని దూసుకొని పోవాలి ఈ రెండూ కాక పోతే భూమియొక్క వాయు మండలానికి తిరిగివచ్చి భస్మమవాలి

ప్రయోగం జరిగిన 68 9 గంటలకు, భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి 7 20 కి రోదసీనౌక చంద్రుని వీపుతట్టి వచ్చునని మరికొందరు అంచనా వేస్తున్నారు

అల్జీయర్స్ ఏప్రిల్ 24: కేంద్ర అల్జీయర్సులో జేటీ ఉదయం రహస్యాన్ని నిక స్వయత్తపై నిషేధం ముస్లిం వేర్పాటువాదులపై కాల్పులు జరిపి 5 గురిని కాల్చి మార్చారు 6 మంది ముస్లింలు గాయపడ్డారు

టిక్-20

నల్లులను చంపును

ఒక టాటా-ఫైజర్ వుత్పత్తి

కావలెను

వెంటనే ఉద్యోగములో నియమింపబడుటకు:

1 ప్లానర్ కమ్ డ్రాఫ్ట్స్‌మన్ 2 టైమేకర్స్ 3 మిల్లర్స్ 4 లేత్ సెట్టర్స్ 5 టూల్ గ్రైండర్

పై పనులలో 3 నుండి 5 సంవత్సరముల అనుభవమువలవారే దరఖాస్తు చేయవలెను సదరు దరఖాస్తులకు సెర్టిఫికేట్లు కాపీలు జతపరచి, ఏప్రిల్ 30 వ తేదీకి ముందుగా అమ్కో ఇంజనీరింగ్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ ఎస్టేటు, గిండీ, మద్రాసు-32 కు పంపండి.

విరేచనము క్రమంగా లేనప్పుడు

LAXIL

లాక్సిల్ వాడండి

చాకలేట్ మాదిరి చక్కగా రుచిగా వుండు విరేచన కొవరము

బెంగాల్ కెమికల్ కలకత్తా బొంబై: కాన్పూర్

మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు

M/s ఆర్ ఎల్ గౌండర్ & కో, 59, బందర్ వీధి, మద్రాసు

ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: M/s సత్యనారాయణ ఫార్మసీ, కమ్మరి వీధి విజయవాడ-1 & విజయనగరం



దివ్యమైన కమ్మదనము

Slanes

స్లేన్స్ క్షణంలో కాఫీ

ది యునైటెడ్ కాఫీ పవ్వయి కంపెనీ లిమిటెడ్

పోస్టు బాక్సు నెం: 12 కోయంబత్తూరు

UCS-504

గంటల పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ చైత్ర బ॥ షష్ఠి
1962 సం॥ ఏప్రిల్ 26 గురువారం
గు॥ వసి ఉ 8-18, పూ షా వ 12-53, వర్జ్యం లా 8-47 ల 10-21 కు
బ॥ సప్తమి ఏప్రిల్ 27 శుక్రవారం
శు॥ సప్తమి ఉ 7-12, అష్టమి తె 5-39; ఉ షా వ 12-27, వర్జ్యం సా 4-18 ల 5-50 కు

ఆంధ్రపత్రిక

ఒకరేయవి యొవరించిన
కకరవర యుప్రియము తన మనంబున కగు దా
దౌరులను వని పేయుమనిరి
వకరాయుబము కకరమర ధముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామ సం॥ చైత్ర బ॥ షష్ఠి
గురువారం

నేపాల్ భారత సంబంధాలు

నేపాల్ రాజు శ్రీ మహేంద్ర ఢిల్లీకి వచ్చారు, వెళ్లారు కాని ఆయన ఏమి సాధించుకొని వెళ్లారు అన్నదే అనుమానం శ్రీ నెహ్రూతోను, ఇంకా ఇతరులతోను ఆయన జరిపిన సమాలోచనల వల్ల ఏయే విషయాలు తేలాయో అవి అన్నీ పూర్తిగా ఆ అనంతరం వెలువడిన సమిష్టి ప్రకటనలో లేవు నేపాల్‌లో కొనసాగుతున్న విప్లవానికిన్ని భారత దేశంలో తలదాచుకుంటున్న ప్రజానాయకులకు నూనూ సంబంధంవున్నదని శ్రీ నెహ్రూకు నచ్చచెప్పాలని మహేంద్ర రాజు చేసిన ప్రయత్నం సఫలమైనట్లు ఈ ప్రకటనవల్ల తేలడంలేదు. నేపాల్ యొక్క ఆంతరంగిక వ్యవహారాలలో భారత దేశానికి ఎట్టి సంబంధమూలేదు కాని భారతదేశం నుంచి అక్కడ జరుగుతున్న విప్లవాన్ని నడిపించే పద్ధతులను మాత్రం భారత ప్రభుత్వం సహించదు. ఇది అదినుంచీ భారత ప్రభుత్వ విధానమే అందువల్ల ఈ హామీని నేపాల్ రాజు పొందడంలో పెద్ద విశేషం ఏమీలేదు.

పోతే భారతదేశంలో తల దాచుకుంటున్న నేపాల్ ప్రజా నాయకులను మహేంద్ర ప్రభుత్వానికి భారతదేశం పట్టి అప్పగిస్తుందా అన్నప్రశ్న ఖట్మాండు చేరిన తర్వాత నేపాల్ రాజు చేసిన ప్రకటనవల్ల ఉదయిస్తున్నది కాని ఆ విషయమైన సమిష్టిప్రకటనలో ఏమీ లేదు అంతేగాక ఈ సమిష్టి ప్రకటనను జారీచేస్తూ భారత విదేశాంగశాఖ ఉద్యోగి "నేపాల్ రాజు అటువంటి అక్రమమైన కోరికను కోరలేదు" అని స్పష్టం చేశారు కాబట్టి ఈవిషయంలో కూడా నేపాల్ రాజు సాధించింది ఏమీ వున్నట్లు కన్పించడం లేదు

నేపాలుపై భారతదేశం నుండి విద్రోహచర్యలు సాగుతున్నాయని భారతదేశం ఎన్నడూ అంగీకరించ లేదు. అందువల్ల మహారాజు ఖట్మాండులో చెప్పినట్లు "ఆ చర్యలను రూపుమాపే కార్యక్రమం" ఇక్కడ జరగవలసినట్లు కన్పించడం లేదు నేపాల్‌లో తనబలాన్ని ఇట్టి అసంబద్ధమైన ఆరోపణల ద్వారా పటిష్టం చేసుకోవచ్చునని మహేంద్రరాజు ప్రయత్నించవచ్చునే భారత ప్రభుత్వం "సమిష్టి విచారణ" మార్గాన్ని సూచించింది. ఇది కూడా అధికారికంగా జరగ డానికి వీల్లేదు. మూజువాణీగా జరగాలనే సమిష్టిప్రకటన చెబుతున్నది

నేపాల్ - భారత దేశాల సంబంధాలను ఎవరో "కాద్దిమంది" పాడు చేస్తున్నారని నేపాల్ రాజు ఢిల్లీ సమాలోచనలతర్వాత అనగల్గుతున్నారంటే, ఆయన ఢిల్లీ ప్రయాణ పర్యవసాయం ఏమిటో స్పష్టపడుతూనే వున్నది ఈ సంబంధాలను రాజు, రాజమంత్రులు పాడుచేస్తున్నారు అందుకు ఆ ప్రభుత్వము ఆ ప్రభుత్వపు మంత్రులు చేస్తున్న ప్రకటనల కన్న వేరే సాక్ష్యం ఏమీ అక్కరలేదు నేపాల్ రాజు ముందు ఈ రకమైన పనులను అరికట్ట గలిగితే అప్పుడు భారతదేశం - నేపాలు సంబంధాలు ఇప్పటికన్నా ఎంతో బాగుపడతాయి. అంతేగాని తాను దేశంలో ఎదుర్కొంటున్న కష్టాలను తట్టుకోలేక వాటిని ఎవరిమీదనో రుద్దితే మాత్రము అది నేపాలుకు మంచిదికాదు, ఇతరదేశాలకూ మంచిది కాదు.

అర్జంటీనా ఎన్నికలు రద్దు

అధ్యక్షుని వుత్తర్వు

బ్యూనోస్ ఎయిర్స్, ఏప్రిల్ 24 - అర్జంటీనా రాష్ట్ర ఎన్నికలను నేడు అర్జంటీనా అధ్యక్షుడు శ్రీ జోస్ మరియా గ్విడో రద్దుచేశారు. ప్రతిరాష్ట్రంలో ఫెడరల్ ప్రభుత్వ జోక్యానికి వాటు వుత్తర్వు జారీచేశారు పరిస్థితి అయిన నిరసనకారులు, శ్రీ జ్వాన్ పెరన్ ముద్దతుదారులు ఆ ఎన్నికల్లో లెక్కలేనంత లాభాలు గడించుకున్నారు

ఈ విషయమై కార్మికుల పర్యవసంఘం (అందులోని పెద్ద పర్యత్యయూనియన్లు శ్రీ పెరన్‌కు అనుకూలమైన వి) ఏవిధమైనలోనైనా పమ్మె జరపటానికి సిద్ధంగా వుండవలసిందని కార్మికులందరినీ ఆజ్ఞాపించింది

'భారత సరిహద్దుకు ఎట్టి ముప్పులేదట'

పాక్ మంత్రి భుట్టో వితండవాదం

రావల్ పిండి, ఏప్రిల్ 26: కర్నూలులో జామువల్ల భారత్ సరిహద్దులకు ఎట్టి అపదాలేకుండా పాకిస్తాన్ ఆదేశానికి సంతృప్తి నిచ్చేవిధంగా పదుచుకుంటుందని పాకిస్తాన్ విద్యుచ్ఛక్తి, ఇంధన శాఖామంత్రి శ్రీ జడ్ ఎ భుట్టో హామీ యిచ్చారు.

శ్రీ భుట్టో నిన్న హైదరాబాదులో మాట్లాడుతూ జామువురించి భారత ప్రభుత్వం ఇటీవల పంపిన అభిప్రేతపత్రం ముఖ్యోద్దేశ్యం మేమిటో తన కింకా 'అవగాహన' కాలేదన్నారు ఎప్పటి కప్పుడు జాము నిర్మాణాన్ని గురించి భారత ప్రభుత్వానికి తెలియజేశామని, ఇప్పుడు క్రొత్తగా చెప్పవలసిం దేమీలేదని శ్రీ భుట్టో అన్నారు

క్యూములేటివ్ టైమ్ డిపాజిట్ పథకం

స్వంతవృత్తులవారికి సదుపాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 స్వంతవృత్తి గల వైద్యులు, న్యాయవాదులు, ప్రావిడెంటుఫండు కట్టటానికి అర్హులు కాని వాణిజ్యసంస్థల ఉద్యోగుల ఆర్థిక మంత్రి నిన్న ప్రకటించిన క్యూములేటివ్ టైమ్ డిపాజిట్ పథకంవల్ల ప్రయోజనం పొందగలరని తెలుస్తున్నది తేపాలాకాల్యాలయాలు నిర్వహిస్తున్న యీపథకం కాలాపు 10, 15 సంవత్సరాలు అనే పట్లలో డిపాజిట్ చేసిన డబ్బు మాత్రమే గాక ప్రీమియమ్‌లు ప్రావిడెంట్ ఫండు కంటె క్యూములేటివ్ ఆదాయపు పన్ను మినహాయింపుకూడా సంపాదించుటానికి అనుమతించబడుతుందని ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించి ఉన్నారు.

క్యూములేటివ్ టైమ్ డిపాజిట్ పథకంక్రింద అయిదేళ్ళ అకౌంటులో రు 200/ వరకున్ను, పదేళ్ళ అకౌంటులో రు 100 వరకున్ను డిపాజిట్ చేసే వీలున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది

తెలపరి డిపాజిట్ పరిమితిని రు. 800 కు పెంచి క్రొత్తగా 15 సంవత్సరాల అకౌంటును ప్రవేశపెట్టటంతో పదేళ్ళ అకౌంట్ పరిమితి పెంపు రు. 200 కు పెంచబడింది.

బడ్జెట్ ప్రతిపాదనలకు తుదిరూపం దిద్దుతున్న సమయంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జి

కాశ్మీర్ సమస్యపై తిరిగి గ్రాహం మధ్యవర్తిత్వం?

కొన్నిదేశాల ఆలోచనల తీరు

ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 24 :— కాశ్మీర్ వివాదం విషయంలో కుక్కపరంవాడు పమూపేశం కొనసాగిన భద్రతామండలి పమూపేశం శాశ్వతిక కార్యక్రమాన్ని అనుసరించి రెండు రోజులపాటు జరిగి బాయిదా పడుతుందని ఇక్కడి లాబీ వర్గాలద్వారా తెలియజేస్తోంది

పమూపేశం కుక్క, పోలు వారాలవాడు జరుగగలదనీ ఈ రెండు రోజుల లోనూ ఉభయదేశాలూ ప్రకటనలు, ప్రత్యుత్తర ప్రకటనలు చేసిన తరువాతి పమూపేశం బాయిదా పడుతుందనీ లాబీ వరాలు భావిస్తున్నారు

ఈ బాయిదా కాలం అత్యంత క్లిష్టమంగా ఉండగలదని అనుకుంటున్నారు గతంలో భారతదేశంతో అంతి స్నేహంగా ఉండని రాజ్యాలు గ్రాహం మరొకవారి కాశ్మీర్‌కు వెళ్ళిరావాలనే అభిప్రాయాన్ని పురస్కరించటంతేశ ఉభయ రాజ్యాలూ మూడవవ్యక్తి సమక్షంలో సంప్రతింపులు జరపాలని సూచించటం జరిగే సూచనలు కనపడుతున్నాయి.

పోలియట్ సమాఖ్య భారతదేశాన్ని పూర్తిగా బలపరచగలదని మాట ఇచ్చినట్లు తెలుస్తున్నది పాశ్చాత్యరాజ్యాలు కాటస్థ్యం వహించరాదని భారత్ భావిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది

పాకిస్తాన్ దురాక్రమణ చేసిందనే జాస్తవాన్ని ప్రక్కకుపెట్టి కాశ్మీర్ సమస్యను పెడదారి పట్టించరాదని ఈ పమూపేశంలో భారత్ ఇదివరకు కన్నా గట్టిగా ప్రస్తావించే అవకాశం ఉంటుందనుకుంటున్నారు

అమెరికన్ అణుబాంబులు

అయూబ్ నిరాశ

అమెరికన్ అణుబాంబులు తెచ్చుకోవాలని పాకిస్తాన్ ఎంతో ఆశతో ఉంది కాని అమెరికా అందు కంగీకరిస్తుందనే ఆశలేదు అని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ఇటీవల ఒక పాశ్చాత్య విలేకరితో అన్నారు

కాశ్మీర్‌లో అల్లరిమూక పద్ధతిన భారత్‌కు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం సాగగలదని శ్రీ అయూబ్ అన్నట్లు ఈవిలేకరి పత్రికలు వెల్లడించాడు

గెరిల్లా కార్యక్రమానికి తగిన అయుధాలను సైనిక పరిధిలో చేయగలదని పాకిస్తాన్ భావిస్తున్నదంటూ ఈవిలేకరి భారత్ సైనిక సరిహద్దు విషయాన్ని ఆధారాలు తీసుకొని పాకిస్తాన్ చైనాతో చేతులు కలుపాలని మాట్లాడినట్లు కొందరు పాశ్చాత్యదేశ ప్రతినిధులు భావిస్తున్నారు అని పత్రికలు వెల్లడించాడు

రెట్టింపు అణుధూళి పతనం

వాషింగ్టన్, ఏప్రిల్ 24 1958లో రష్యా చేసిన అణ్వస్త్రపాటుల పరీక్షల వల్ల సంభవించిన అణుధూళి రెట్టింపు అణుధూళి 1961 లో చేసిన పరీక్షల ఫలితంగా అనగా వసంత-గ్రీష్మకాలంలో రాలగలదని ఒక పరిశోధకాలయం తెలుపుతున్నది

కొత్తరకం పరివిత్తనాలు

జపాన్‌తో ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 భారత్, జపాన్ దేశాలు నేడు పంతికాలు చేసుకున్న ఒక వప్పందాన్ననుసరించి అధునిక పద్ధతుల ద్వారా వరిని పండించటంలో భారతి రైతులకు శిక్షణయిచ్చేందుకు ప్రయోగ పొలాల ఏర్పాటుకు భారత్‌కు జపాన్ సాయం చేస్తుంది

ఈ పొలాల్లో జపాన్‌లో ఏకరానికి ఎక్కువ పరిపంటను సాధించటానికి తాము కనుగొన్న పద్ధతులను జపాన్ నిపుణులు ప్రయోగించేవి చూపుతారు

ఈ ఆంశాలను భారత్ లోని జపాన్ రాయబారి, జాకోటోమట్సూ జైరా నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడి చేశారు

మంగళూరులో చేపల కుద్ధి, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయబడనున్నది ఆ కేంద్రాన్ని నిర్వహించటానికి మరో వప్పందంక్రింద జపాన్ భారత్‌కు ఏడుగురు నిపుణులను పంపుతుందని రాయబారి తెల్పారు

ప్రయోగ పొలాలు జాడియా (పశ్చిమ బెంగాల్), పంబల్‌పూర్ (ఒరిస్సా) పటాన్‌పూడి (బీహార్), మూరత్ (గుజరాత్)లో ఏర్పాటు చేయబడినాయి

ఈ పొలాలను ఏర్పాటుచేసి మూడేళ్ళవరకు నిర్వహించటంలో జపాన్ మొత్తం రు 40 లక్షాల వరకు ఖర్చు అయ్యే అంచనా చేస్తుంది

మంగళూరులోని మత్స్య కేంద్రానికి జపాన్ రు 66 లక్షాల సహాయాన్ని స్తుంది

వెనుకబడినవారికి స్కాలర్ షిప్పులు

ప్రభుత్వంపై విమర్శకు డా శ్రీమాలి జవాబు

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థులకు వుపకార వేతనాల నివ్వటం మానుకున్నదని మాజీ మంత్రి డా పంజాబ్‌రావ్ దేశముఖ్ చేసిన ఆరోపణను నేడు లోక్ సభలో కేంద్ర విద్యామంత్రి, డా కె ఎల్ శ్రీమాలి ఖండించారు

వుపకార వేతనాల విషయమై చేసుకున్న ఆరోపణలను పరిశీలించటానికి కాబినెట్ విద్యార్థులలో ఎవరూ లేరని డా దేశముఖ్ ఆరోపించారు

డా శ్రీమాలి సమాధానమిస్తూ వుపకార వేతనాలు పంచిపెట్టటానికి గాను కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు నిధులు నిస్తున్నదని ఆ విషయంలో ఖచ్చితమైన ఆరోపణ లేవైనా వుంటే వాటిని తిమద్యక్షికి తేవచ్చునని తెల్పారు

ఏ ఏడాదిని ఆ ఏడాదే చెల్లింపబడుతున్నాయా అని డా దేశముఖ్ ప్రశ్నించగా తిమకు తెలిసినంతవరకు అట్టి అలవ్యమేమీ జరగటం లేదని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆ విషయమై తిమకు హామీ నిచ్చారని డా శ్రీ మాలి తెల్పారు

కాంగ్రెస్ సభ్యులుగా చేరేందుకు గడువు

హైదరాబాద్, ఏప్రిల్ 24 అఖిల భారత కాంగ్రెసు మండలి సభ్యులను చేర్చుటకు గడువు జూన్ నెలాఖరు వరకు పెంచింది దీని దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ జిల్లా కాంగ్రెసు కమిటీలకు యిదివరకు చెప్పిన గడువు తేదీ 30-4-62 రద్దయిపోయిందని క్రొత్త కార్యక్రమం త్వరలోనే వంపబడుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు తెలియజేస్తున్నారు

యంత్రపరికరాల డిజైన్ లసంస్థ

బెంగుళూరులో ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : పారిశ్రామిక సమితి సిఫార్సు చేసిన విధంగా కేంద్ర యంత్ర పరికరాల డిజైన్ల (రూపకల్పన) సంస్థను బెంగుళూరులో ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది

ఈ సంస్థను జెకోస్లోవేకియా సహాయంతో ఏర్పాటు చేయనున్నారు సంస్థలో యంత్ర పరికరాలకు రూపకల్పన చేసి అభివృద్ధి చేయటానికి యంత్ర పరికరాలను ప్రయోగపరంగా చేయటానికి డిజైనర్, డిజైను నిపుణులకు శిక్షణ యివ్వటానికి పూనుకున్నారు

ఈ సంస్థ ఏర్పాటుకు కోటి రూపాయలకు పైగా ఖర్చవుతుంది పుచితంగా నిపుణుల సేవ పంపించటానికి సంతోషకరమైన యంత్రసామగ్రి యివ్వటానికి జెకోస్లేవేకియా ప్రభుత్వం ప్రతిపాదించింది ఆ ప్రభుత్వం యివ్వనున్న సహాయం రు 60 లక్షాలవరకు వుంటుంది

సంస్థ వ్యవహారాల నిర్వహణకు ఒక సంఘం ఏర్పాటు చేయబడింది దానికి ప్రొ॥ ఎం ఎస్, థాకర్ అధ్యక్షులు సంఘంలో కేంద్రవాణిజ్య, పరిశ్రమల శాఖ, శాస్త్ర పరిశోధనశాఖల ప్రతినిధులు, పబ్లిక్ రంగం, ప్రయివేటు రంగాలలోని పారిశ్రామిక నిపుణులు వున్నారు.

పాట్నా, ఏప్రిల్ 28: గోపాడయ్యా జామకాలలోని మామిడిపళ్లు కాయ్యరాయలు చేపలు, పాలకు ఎరువు మొదలు 2 తరిమ్మాదేళ్లలో ఏ ఆటంకాలు లేకుండా దిగుమతి చేసుకొనవచ్చును

జమైకా ప్రధానిగా అలెగ్జాండర్ బస్టమంటే

కింగ్‌స్టన్ (జమైకా) ఏప్రిల్ 25 జమైకా లేబర్ పార్టీ నాయకుడు శ్రీ అలెగ్జాండర్ బస్టమంటే ప్రధాన మంత్రిగా నిన్న ప్రమాణస్వీకారం చేశారు కడర్మన్ సర్ కెన్నెత్ కాలన్‌స్థానాన్ని విరిచేత పదవి స్వీకారం చేయించారు జమైకాలో యీ 10 న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పార్టీ గెలవటం సాధించింది ఆగస్టు 6 న జమైకా స్వతంత్ర రాజ్యంగా అవతరించినప్పుడు అలెగ్జాండర్ బస్టమంటే తొలి ప్రధాన మంత్రి అవుతారు

కూచిపూడిలో నాట్య విశ్వవిద్యాలయం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 24 : నాట్యకళకు కేంద్రంగా వెలుగులు ప్రసరించిన కూచిపూడిలో నాట్య విశ్వవిద్యాలయాన్ని స్థాపించవలసి వున్నదనీ ఇందుకు తాము కృషి కొలదీ కృషి చేస్తామనీ నిన్న కూచిపూడిలో శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రం శంకుస్థాపనోత్సవ సభను ప్రారంభిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు

మాజీ దేవాదాయ శాఖామంత్రి శ్రీ కబ్బాలు చంద్రమౌళి శంకుస్థాపన చేస్తూ యీ కళాక్షేత్ర నిర్మాణానికి లక్షరూపాయలు వ్యయం కాగలదనీ ప్రధాన భవనాలు డిసెంబర్ నాటికి పూర్తి కాగలవనీ అన్నారు, సభకు శ్రీ నీలం రాజు వెంకటశేషయ్య అధ్యక్షత వహించారు

శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వకాలేజీలు కళాసముద్ధరణకు తోడ్పడాలే కాని ఉత్పత్తిశాలలు కాదన్నారు కూచిపూడి ప్రఖ్యాతపుణ్యక్షేత్రమనీ, క్షేత్రయ్య, వారాయణతీర్థులు, సిద్ధేంద్రయోగివంటి ప్రముఖుల కారణంగా ప్రఖ్యాతి యినదనుడించిందనీ అన్నారు

ప్రాచీనదేశాలయాలను నిర్మించిన వాస్తుశాస్త్రశీతిలో ఈ కళాక్షేత్రాన్ని నిర్మిస్తారు దీని నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం రు 50 వేలు, ప్రభుత్వం రు 15 వేలు లలిత కళాఅకాడమీ రు 10 వేలు ఇచ్చాయి

శ్రీ చంద్రమౌళి దంపతులకు, శ్రీ బ్రహ్మయ్యకు, గ్రామంలోని వృద్ధ కళాకారులు మున్నగు రికి సాంప్రదాయాలను బహూకరించారు.

విదేశాలనుండి కూచిపూడి నాట్యం నేర్చుకోవాలని వాస్తుశాస్త్రానికి, భవనాలు పూర్తి కాగానే యిది 'రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయంగా కాలిల్లగలదనీ శ్రీ బందా కనకలింగేశ్వరరావు అన్నారు

శ్రీ చింతా కృష్ణమూర్తి వందనసమర్పణచేశారు

రాష్ట్రఖాదీగ్రామ పరిశ్రమల కార్యకర్తల మహాసభ

విజయవాడలో మే 1 నుంచి ప్రారంభం

విజయవాడ, ఏప్రిల్ 24 : ఆంధ్రప్రదేశ్ ఖాదీగ్రామ పరిశ్రమల కార్యకర్తల మహాసభ మే నెల 1 2 3, తేదీలలో ఇక్కడ జరుగును రాష్ట్రీయ పరిశ్రమల మంత్రి శ్రీ ఎం లక్ష్మీనరసయ్య అధ్యక్షతవహింతురు ఖాదీ గ్రామపరిశ్రమల కమిషన్ కార్యదర్శి శ్రీ పాణిలాల్ కపాడియా ప్రారంభింతురు

సభలో ఖాదీ, గ్రామపరిశ్రమల ఉత్పత్తి అమ్మకములు, ప్రచారములు గురించి ఖాదీ గ్రామౌద్యోగ కమిషన్, రాష్ట్ర ఖాదీ గ్రామౌద్యోగ బోర్డు, ఇతర సంస్థలతో సమన్వయము ఏర్పాటుచేసికొని అభివృద్ధి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్చలు జరుగును మంత్రితోపాటు ఖాదీ గ్రామౌద్యోగ కమిషన్ చైర్మన్ శ్రీ సి వి రాఘవన్ రాష్ట్ర ఖాదీబోర్డు ప్రముఖులు, రాష్ట్ర పర్యవేక్షకులు అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్, శ్రీ ఉమ్మెర్తల శేషరావు శ్రీ పాధుసుబ్రహ్మణ్యం, శ్రీ చుండి జగన్నాథం పత్రికలు హాజరు అవుతారు 1వ తేదీ సాయంకాలం 4 గంటలకు సూర్యయజ్ఞముతో సభ ప్రారంభం కావుంది

బ్యాంక్ ఆఫ్ చైనా

హానికరంగా వ్యవహరిస్తే రిజర్వుబ్యాంకు చర్య!

రాజ సభలో శ్రీ భగతి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 "బ్యాంక్ ఆఫ్ చైనా" ఏదైనా హానికరమైన పనికి దిగితే రిజర్వుబ్యాంకు తగిన చర్య తీసుకుంటుందని బ్యాంక్ ఆఫ్ చైనా ఎక్కువ విదేశీమారక ద్రవ్య వ్యాపారము చేయనందున అభ్యాంకుకు 1947 విదేశీ మారక ద్రవ్యనిబంధనా చటము క్రింద యిచ్చిన మినహాయింపు గడువు డిసెంబర్ 27 నుండి ఉపసంహరించుకోబడిందని ఆర్థికశాఖ వుపమంత్రి శ్రీ భగత్ నేడు రాజ్యసభలో చెప్పారు

శక్తిమాన్ ట్రక్కులు

రక్షణశాఖ ఫాక్టరీలలో తయారు చేయబడిన 'శక్తిమాన్' ట్రక్కులు బరువును లాగడంలోనూ, స్పీడు, దాలా కాలము మన్నడములలోను రక్షణశాఖ ఫాక్టరీలు తయారుచేసిన యితరవాటి కంటే చాలామటుకు మేలైనవి 1961 ఏప్రిల్ నుండి 1962 జనవరిలో వీటి తయారు చేసిన 899 "శక్తిమాన్" ట్రక్కులు సైన్యానికి జారీ చేయబడినవి ఒక్కొక్క ట్రక్కుకు రు 85 వేలు ఖర్చయింది అని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ చెప్పారు

ఈ ట్రక్కు భాగాలలో 50 శాతము వరకు దేశములో తయారైనవేనని, కొద్దిమాత్రాలో 75 శాతము విడిభాగాలు దేశంలోనే ఉత్పత్తి చేయబడుతవని ఆశించబడినవని రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ రఘురామయ్య చెప్పారు

గుడివాడలో పార్యపుస్తకాలబ్లాక్ మార్కెట్

విద్యార్థుల తలిదండ్రుల ఆందోళన

గుడివాడ, ఏప్రిల్ 17: ఇక్కడ పాఠ్యపుస్తకములను 50 శాతము హెచ్చు ధరకు అమ్ముతున్నందువల్ల విద్యార్థుల తలిదండ్రుల ఆందోళన ఎక్కువైంది పాఠ్య పుస్తకాలనుకూడా ప్రభుత్వమే అచ్చువేయించి, సుబైన పద్ధతుల అందజేసే ఏర్పాటుచేసినా, పాఠ్యపుస్తకాల పథకాలలో ప్రభుత్వం నిర్ణయించినధరలకు దొరకటం లేదని, బ్లాక్‌మార్కెట్‌లో దొరుకుతున్నవని తెలుస్తోంది దీనికి మూలం ఏమిటో కనిపెట్టి ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు (స్వ వి.)

మధురై, ఏప్రిల్ 21 : నిన్న హాయంత్రము మధురై సమీపంలోని నక్కలకొట్టై గ్రామంలో ఒక పురాతన దేవాలయం గోడలు తొలి ఒకరు మరణించారు ఇద్దరు గాయపడ్డారు వారిలో ఒకరికి తీవ్రగాయాలు తగిలాయి

మదరాసు వార్తలు

వేసవికాలం ప్రత్యేక రైళ్లు

మద్రాస్, ఏప్రిల్ 24 : వేసవికాలం శెలవుల ప్రత్యేక రైళ్లు న్యూఢిల్లీ - మద్రాస్ మధ్య 29 నుండి న్యూఢిల్లీ నుండి, మే 2 నుండి మద్రాస్ నుండి ప్రారంభమవుతాయి న్యూఢిల్లీ నుండి ఏప్రిల్ 29, మే 6 13 15 20 22 27 తేదీలలో మద్రాస్ నుండి మే 2, 9, 16, 19, 23 26, 30 తేదీలలో బయలుదేరుతాయి

బస్సురూట్లు జాతీయం: ప్రభుత్వ విధానం

120 మైళ్లు అంతకుమించి దూరమున్న మార్గాలలో బస్సులను నడపటము ప్రభుత్వము విధానముగా పెట్టుకున్నట్లు పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్ వెంకట్రామన్ నేడు లోకసభకు తెలియజేశారు బస్సులను జాతీయంచేసే విషయంలో ప్రభుత్వ విధానములో మార్పు ఏమీ లేదని చెప్పారు

అమెరికా పశుగ్రాస మండలి ప్రతినిధివర్గం

అమెరికా పశుగ్రాసమండలి శాఖకు ముగ్గురు ప్రతినిధులు ఆదివారం ఇక్కడికివచ్చి ప్రభుత్వము వ్యాపార సంస్థల ప్రతినిధులతో చర్చలుజరిపి కరకట్టకు వెళ్ళారు భారతి పాడిశాస్త్రాలలో జొన్నలు, మొలో కాడకము గూర్చి, అమెరికా తయారుచేసే పశుగ్రాసమిశ్రమాలు గురించి చర్చించారు మద్రాసులో తయారైన కిలోగ్రాములకొలది కాన్పుమము సంస్థలో తయారైన కిలోగ్రాములకు లేదు బయట కాన్పు మనుండి తెచ్చుకొనేవాటిని కూడా ప్రభుత్వము అనుమతించాలని కోరుతున్నాము ప్రభుత్వ అనుమతితో తయారుచేసే కంపెనీలనుండి తెచ్చుకొనుటలో చట్టవిరుద్ధమేమి వుంటుంది?

(పొంగమూరు) టంకాల జంగయ్యశర్మ

* * *

పోస్టల్ ఇడిడిఎల తిరుపు తత్వం

ఆర్థిక, కేంద్రఉద్యోగుల కరవు భత్యము పెంచిరాయి. పల్లెటూళ్లలో అధికధరలతో బాధపడుతూ తక్కువ వేతనమితీయం ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ పోస్టల్ ఉద్యోగులకు కరవు భత్యం పెంపు జాయలేదు కరవు అనుభవించే పెద్దజీతాలు తీసేవారికేగాదు ఎల్లరకూ వుండును ఇలాంటి కష్టములు డిపార్టుమెంటు వారికన్నా ఎక్స్ట్రా డిపార్టుమెంటువారికి తక్కువ ధరలకు లభించునా? అనువిషయం ప్రభుత్వము తీవ్రముగా ఆలోచించి పంబడి ఎక్స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగులకు కరవుభత్యము డిపార్టుమెంటల్ ఉద్యోగులవారికి ఇచ్చిందే ఏర్పాటు చేయవలెను

జి. శ్రీరాములు,
(అనంతపురము)

తక్కువి ఖుణాల వసూళ్ళు

ఆర్థిక, గడచిన 2, 3, సంవత్సరములలో అనంతపురంజిల్లా మడకశిర తాలూకాలో పంటలు సరిగ పండలేదని ప్రభుత్వమువారు కొన్నిరకాల గుత్తజ మూడీచేసి కొన్నిరకాల గుత్తల వసూళ్ళను బాయిదా ఇచ్చి నిలువుదోపిడీ చేశారు ఇక రైతుల ఇప్పటినుంచి వ్యవసాయమునకు అన్నిరకములగ ఖర్చులు చేయవలసియున్నది కడచిన సంవత్సరములలో పంటలు సరిగ చేతికందక, ఇప్పుడు వ్యవసాయమునకు ఖర్చులు చేయవలసియుండగ, గోదుమట్టుపయిగోకటిబొట్టన్నట్లు తక్కువి కంతులు వసూలుచేయుమను ప్రభుత్వ ఉత్తర్వులు రైతులు మేలుకు ఆశించి పట్టుగ శేకయున్నది గనుక ప్రభుత్వ మువారు రైతుల ప్రస్తుతపరిస్థితిని అర్థముచేసుకొని వారికి ఇబ్బందిలేకుండుటకు, తక్కువి కంతులవసూళ్ళను సంవత్సరము ఆఖరువరకు నిలుపదలకు ఉత్తర్వులు ఇచ్చి రైతులకు సహాయము చేయవలయునని ప్రభుత్వము వారిని కోరుచున్నాము;

ఈ విషయములో జిల్లా, రాష్ట్ర, కాంగ్రెసు సంఘములవారు కూడ కార్యకర్తలు తగు ప్రయత్నములు జరిపి రైతులకు సహాయము చేయవలయునని కోరుచున్నాము

శ్రీ ఎ అనందకృష్ణయ్య, మడకశిర

* * *

కిలోగ్రాముల తూకపురాళ్ల పెట్టు

ఆర్థిక మనదేశంలో కొలతలు తూనికలు మెట్రిక్ పద్ధతి ప్రవేశపెట్టి పందుకు కాలంలో ఎంతో సమయమైనదికాని ప్రభుత్వం వారు చేసినంతవరకు ఒక ప్రమాణాన్ని నిర్ణయించినట్లు కాని తయారుచేసి అమ్మడానికి కుక్కరికి అనుమతి యిచ్చినట్లు కన్పించడం లేదు ప్రభుత్వంవారు 18 రూ అమ్మే కిలో (గ్రాముల చిన్న సెట్టు (5 కిలో (గ్రాముల నుండి 100 కిలో (గ్రాములవరకు ఇవి 1 నుండి 5 (గ్రాములవరకు ఇవి 12 పురుపులుగల సెట్టు రు 22-75 అన్న అర్థరు తీసుకొని మన ఆంధ్రరాష్ట్రమువారు పంపుచున్నారు. జారీ చార్జీ, ఫార్వర్డింగ్ చార్జీ పోస్టేజి, ప్యాకింగ్, సేల్ టాక్సు అన్నికలిపి వ్యాపారస్థుల వద్ద వసూలు చేయుచున్నారు మద్రాసులో తయారైన కిలోగ్రాములకల కాన్యము మనరాష్ట్రములో తయారైన కిలోగ్రాములకు లేదు బయట కాన్పు మనుండి తెచ్చుకొనేవాటిని కూడా ప్రభుత్వము అనుమతించాలని కోరుతున్నాము ప్రభుత్వ అనుమతితో తయారుచేసే కంపెనీలనుండి తెచ్చుకొనుటలో చట్టవిరుద్ధమేమి వుంటుంది?

(పొంగమూరు) టంకాల జంగయ్యశర్మ

* * *

లేఖలు

మిక్కీ మౌసూ మిత్రులూ — వాల్ట్ డిస్నీ



నెహ్రూ తర్వాత భారతదేశం విచ్ఛిత్తి: ఆయూబ్ పగటికల

కాశ్మీర్‌ను వదలకపోతే, చైనాతో కలసి దండయాత్ర చేస్తామని బెదరింపు

భద్రతామండలిచర్చపై అమెరికన్ వర్గాల్లో ఆసక్తి

సమితి కార్యాలయం, (న్యూయార్క్), ఏప్రిల్ 25

భారతదేశం, కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు అప్పగించకపోతే "భారత్‌ను అణచివేయటానికి" పాకిస్తాన్, చైనాతో చేరుతుందనో అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, యింకా అనేక పాకిస్తానీ వర్గాలవారు బెదరించినట్లు యిక్కడ ఆరోపిస్తున్నారు

ఇంతేకాకుండా యింకా కొన్ని చిత్రవిచిత్రమైన కథలుగూడా యిక్కడ ప్రచారమవుతున్నాయి పాకిస్తానీ సైన్యం గనుక సాగినట్లయితే ఒక్క కాశ్మీరును ఢిల్లీని మాత్రమే కాకుండా తిన్నగా మద్రాసుకూడా కలభూభాగాన్నంతా, పట్టుకుంటుందని కొందరు పాకిస్తానీ సైనికాధికారులు డంబాలు పలుకుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

శ్రీ నెహ్రూ అనంతరం భారతదేశం ఛిన్నాభిన్నమై పోతుందనీ భారత విచ్ఛిత్తి పాకిస్తాన్ నుంచేనని అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ అభిప్రాయపడ్డారట ఆయన యీ సంగతి ఒకవ్యక్తికి చెప్పినట్లు తెలుస్తోంది ప్రకటించుకోటానికి అతనికి యిష్టంలేనట్లు ఆరోపణ బడుతున్నది

కాశ్మీర్ సమస్యపై రేపు శుక్రవారం జాతీయ భద్రతా మండలిలో ప్రారంభం కానున్న చర్చకు అమెరికన్ ప్రతినిధులు యింతవరకు అసలే ప్రాధాన్యం యిచ్చి ఉండలేదని పి. టి. ఐ విలేఖరి ఒకరు వ్రాస్తున్నారు

కొన్ని ప్రముఖ అమెరికన్ పత్రికలు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి చేసిన ఒకప్రసంగం (ప్రాతిపదికపై "పాకిస్తాన్‌కు ముప్పు" ఏర్పడ్డదనే ఆరోపణతో యీ చర్చను ముడిపెడుతున్నాయి

కాశ్మీరు పై చర్చ యీ సమస్యను పరిష్కారానికి పరిహితం చేస్తుందో అనీ "ఈ చర్చ ఎన్నో రోజులు సాగుతుందనుకొంటున్నారు?" అనీ ఒక అమెరికన్ విలేఖరి, సమితి శాశ్వత కార్యదర్శి ఊ థాంట్‌ను నిన్న ప్రశ్నించినప్పుడు వాటికి జవాబు చెప్పటానికి ఆయన నిరాకరించారు

"ఈ ప్రశ్నకు నేను చెప్పగల సమాధానమేమీలేదని శ్రీ థాంట్ అన్నారు

అమెరికా గనుక తనను వదలివేసే పక్షంలో నెహ్రూతో తన సంబంధాన్ని పెంపొందించుకోటానికి తగినంత కళ్యాణ్ని పాకిస్తాన్ నెలకొల్పుకున్నట్లు నిజమే నని, కొన్నిలాటివారు లవారు వ్యక్తంచేశారు అమెరికన్ అధికారులు యీ వార్తలను ఎంత తీవ్రమైనవిగా పరిగణిస్తున్నదీ స్పష్టంకావటంలేదు ఈ పరిస్థితుల్లో అమెరికాకు రెండే మార్గాలున్నట్లు పరిశీలకులు కొందరు సూచిస్తున్నారు ఒకటి అడేనిగా నెహ్రూకు విజ్ఞులు చేసుకుంటూఉండటంవల్ల జరగబోయే కేటిమాలేదని పాకిస్తాన్‌కు నిర్మొహమాటంగా చెప్పివేయటం, రెండు - భారతదేశం శాంతివరకు లొంగవచ్చేటట్టు బెదిరించటంద్వారా పాకిస్తాన్‌ను శాంతింపజేయటానికి యత్నించటం

కాశ్మీర్‌పై చర్చకు అజెండా ప్రకటన

కాశ్మీర్‌పై రేపు శుక్రవారంనాడు ప్రారంభంకానున్న భద్రతా మండలి చర్చకు రెండు అంశాలున్న అజెండా ఒకటి నిన్న యిక్కడ ప్రకటించబడ్డది

మొదటికి అజెండా ఆమోదం రెండవది "భారతపాకిస్తాన్ సమస్య" అనే శీర్షిక క్రింద, పాకిస్తాన్ ప్రతినిధి మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ జనవరి 11, 29 తేదీలలో సమర్పించిన లేఖలు భారతప్రతినిధి శ్రీ పి ఎస్ రూ జనవరి 16 న దాఖలుచేసిన లేఖ ఉన్నాయి

ఈ అంశంపై మండలి తుది సమావేశం ఫిబ్రవరి 1 న జరిగింది

శుక్రవారం సాయంత్రం 8 గంటలకు (భారత కాలమానం శనివారం రాత్రి 1 30 నిముషాలు) ప్రారంభం కానున్న యీ చర్చకు భారత రక్షణ మంత్రి శ్రీ వి కృష్ణమేనన్ యిక్కడికి రానున్నారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలి సమావేశాల్లో పాల్గొనటానికి శ్రీ మేనన్‌ను ముఖ్య ప్రతినిధిగాను, శ్రీ ఝాను ప్రత్యామ్నాయ ప్రతినిధిగాను ప్రధాని నెహ్రూ నియమించి ఉన్నారని సమితి శాశ్వత కార్యదర్శి ఊ థాంట్, మండలి అధ్యక్షుడైన డా జేనియల్ స్వీజర్ (చైలీ)కు తెలియజేశారు

శ్రీ నెహ్రూ తంతి, శ్రీ మేనన్‌ను, శ్రీ ఝాను తగినంత అధికారం అప్పగిస్తున్నట్లు తాను భావిస్తున్నానని ఆయన చెప్పాడు

భారత్‌కు అరబ్ రిపబ్లిక్ మద్దతు

కైరో ఏప్రిల్ 24 కాశ్మీర్ సమస్య భద్రతామండలిలో చర్చకు వచ్చినప్పుడు యీ విషయంలో భారతదేశం అవలంబిస్తున్న వైఖరిని భద్రతా మండలిలోని సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి బలపరచవచ్చునని అభిజ్ఞులైన దౌత్యవర్గాలవారు నేడిక్కడ తెలియజేశారు

ఈ అంశంపై భారతదేశానికి అరబ్ పబ్లిక్ యిటీలు ఎక్కువ సానుభూతిని ప్రదర్శిస్తున్నదని యీ వర్గాలవారన్నారు

ఇక ఘనాదేశ ఖరీ అస్పష్టంగా ఉంది ఘనా ఉన్నతాధికారులయా అంశంపై తటస్థవైఖరిని ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తున్నది.

సనత్‌నగర్‌లో లఘు పరిశ్రమల ఏర్పాటు

జపాన్ కంపెనీ ఆసక్తి

హైదరాబాదు, ఏప్రిల్ 22 సనత్‌నగర్ చుట్టుపట కొన్ని లఘు పరిశ్రమలను స్థాపించుటకుగాను ఒక జపాన్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వము వారి అనుమతిని అర్థించినట్లు తెలుస్తున్నది

జపాన్‌లోని నెప్పూన్ ఇంటర్ నేషనల్ కమర్షియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి ఎ చందర్ ప్రస్తుతము నగరములోని ఈ చందర్భములో పారిశ్రామిక వేత్తలను కలుసుకుంటున్నారు

ఈ కంపెనీ కైపు రెటర్ల యంత్రాలు, మసక అద్దాల పలకలు తయారులను తయారు చేస్తారు

మద్యనిషేధం గట్టిగా అమలు జరుగుతుందే కాని రద్దుకాబోదు

ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ కార్యకర్తల సభలో మంత్రి ప్రకటన త్వరలో తెలంగాణాలోకూడా పెట్టేందుకు ప్రయత్నం

విజయవాడ, ఏప్రిల్ 25

ఉల్లంఘన ఎక్కువగా వున్నదని మద్యనిషేధాన్ని రద్దు చేయాలని కోరటము సంచివిధానముగాదని మద్యనిషేధ శాఖమంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు నేడు ఇక్కడ ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ కార్యకర్తల మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు

సంఘ సంస్కరణకు సంబంధించిన కట్నాల నిషేధము చట్టము, ఆహార పదార్థాలకల్తీ నిరోధచట్టము, మద్య నిషేధ చట్టములాంటివాని అమలులో అవరోధాలు వస్తూ వుంటాయనీ ఆ సంస్కరణల నైతిక భౌతిక విలువలను గూర్చి ప్రజలలో ప్రబోధముచేయడము అవసరం అని ఆయన అన్నారు

మంత్రి ఇంకా ఇలా చెప్పారు "మద్యనిషేధము జయప్రదముగా జరుగక పోవుటకుగల లోపాలను తొలగించవలసిన బాధ్యత మనపైనవుంది మద్య నిషేధము అమలు రాజ్యాంగములోని ఆదేశిక సూత్రాలలో ఒకటి అందువలన దానిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదిగా అమలు జరుపవలసి వుంటుంది పూర్వపు ఆంధ్ర ప్రాంతములో మద్య నిషేధము బాగా అమలు జరిగిందనీ చెప్పగలను తెలంగాణాలోకూడా అల్లాగే అమలు జరిగి తీరుతుంది తెలంగాణాలో కూడా మద్యనిషేధము అమలుజరుపుటకు ప్రభుత్వము త్వరలోనే చర్యలు తీసుకోగలదని హామీ ఇస్తున్నాము"

ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షోపన్యాసములో ప్రజలు సౌభాగ్యంతో తులతూగాలంటే మద్యనిషేధం అవసరం అన్నారు

"ఈ విషయాన్ని ఏనాడో మహాత్మా గాంధీ గుర్తించారు స్వాతంత్ర్య పోరాటకాలంలో కాంగ్రెసు కార్యక్రమాలలో ఖద్దరు, నిదిలిర కార్యక్రమాలకు ఇచ్చినంత విలువ మద్యనిషేధానికి ఇచ్చారు మద్యనిషేధము అమలును ప్రభుత్వానికే వదలకుండా సర్వోదయ కార్యకర్తలు, పంచాయతీ సమితుల సభ్యులుకూడా మద్యనిషేధ ప్రయోజనాలను ప్రచారం చేయాలి"

"నీరా సంఘాలు విఫలమయ్యాయనే వివరమవుంది వాని స్వరూపమును పరిణామపర్చి నిర్మాణము చేయాలి నీరా సంఘాలు స్వయం సంపూర్ణముగా నిలబడగలుగుటకు తాటిచెట్లు పందదార పుత్పత్తికి నీరా సంఘాలకు అవకాశము కల్పించాలి నీరాను కల్లుగా మార్చకుండా కార్యకర్తలు శ్రద్ధతీసుకోవాలి అని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చెప్పారు పొగాకుమైనంతి శీఘ్రంగా మద్యనిషేధమును తెలంగాణాలోకూడా అమలు జరపాలని సూచించారు

ప్రత్యేక ఆహ్వానముపై మహాసభకు హాజరైన ఖాదీ గ్రామోద్యోగసంఘాలకు తాలూకు తాటిచెట్లం పరిశ్రమల పనితీరు డు శ్రీ గజానన నాయక్ (మహారష్ట్ర) మాట్లాడుతూ నీరాసంఘాలు జేకుల ఇతర ప్రాంతములలో బాగానే పని చేస్తున్నట్లు తెలిగాజేశారు ప్రభుత్వమువారి ఆధారపడకుండా కార్యకర్తలు శ్రద్ధవహిస్తే ఆంధ్రప్రదేశ్‌లో కూడా జయప్రదము కాగలదని అన్నారు.

ప్రారంభంలో అహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ జి మాణిక్యరావు మంత్రి ప్రజా కాంగ్రెసు అధ్యక్షులకి స్వాగతము చెప్పుతూ రాష్ట్రమంతటా మద్యనిషేధము అమలుకు సర్వర చర్యలు తీసుకోవాలని కోరారు

సమితికి నిధులు

ఐక్యరాజ్య సమితి, ఏప్రిల్ 24 కొత్తవంతమైన రాజ్యాలు సమితి శాంతి కృషిపట్ల ఇష్టం లేక బకాయిలు చెల్లించకపోతే ఐక్యరాజ్య సమితి నిర్ధన సంస్థ అయిపోయే ప్రమాదం వుండగలదని ఎమిత ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ ఒకగోష్ఠిలో హెచ్చరించారు

కాంగో, పశ్చిమ ఆసియాలలో శాంతిని స్థాపనకృషి వ్యయ లో ఆ పంకు చెల్లించేందుకు రష్యా నిరాకరించిన విషయం పాఠకులకు విదితమే శ్రీ థాంట్ తన గోష్ఠిలో రష్యాగురించి పేరుపెట్టి చెప్పలేదు. శాంతిస్థాపన కృషికి నెలకు 110 లక్షల డాలర్లు వ్యయమౌతున్నదని, 1961 వ సంవత్సరాంతానికి పథ్యిక్వదేశాలు సుమారు 65 మిందలల 78 వంతులవరకు మాత్రమే బకాయిలు చెల్లించివున్నదని చెప్పారు

సీలేరు ప్రాజెక్టు తగాదా

మార్పేమీ లేదని కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టు విషయమై ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాల మధ్య ఏర్పడిన తగాదా విషయంలో పెద్దమార్పేమీ కన్పించలేదని, కేంద్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ హుమాయున్ కబీర్ మహమ్మద్ ఇబ్రహీంకేరు లోక్ సభలో చెప్పారు

విశాఖజిల్లా ఉపాధ్యక్షులు

విశాఖపట్టణము, ఏప్రిల్ 24 శ్రీ కందర్ల శ్రీ రామమూర్తి ఎం ఎల్ ఏ విశాఖపటంజిల్లా పరిషత్తు - ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నిక అయినారు (స్వ వి)

హైదరాబాద్ జిల్లా పరిషత్

ఆరు స్థాయిసంఘాలకు సభ్యుల ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24 హైదరాబాద్ జిల్లా పరిషత్ కొత్త అధ్యక్షునిఎన్నిక పూర్తి అవటంతోనే స్థాయిసంఘాలు ఆరింటికి గూడా సభ్యులఎన్నిక నిన్న జరిగింది

ఈ సమావేశానికి కొత్త అధ్యక్షుడు శ్రీ మామిడి భోజ్ రెడ్డి అధ్యక్షత వహించారు

ఈ స్థాయి సంఘాలలో ఒకదానికి ఎన్నికఅయిన సభ్యులల్లో బయటినుంచి వచ్చిన శ్రీ వరకలంగు గోపాలరెడ్డి ఉన్నారు వీరు మూడో కాపనసభ్యులు

హైదరాబాద్ పంచాయతీల చట్టం కింద, పరిషత్తు బయటివారిని ఎవరినైనా ఎన్నుకోవచ్చు అయితే వారు పరిషత్ అజమాయిషీ ప్రాంతంలో నివసిస్తున్నవారై ఉండాలి

రాజభవనం వార్తలు

హైదరాబాద్, ఏప్రిల్ 23 శ్రీ బి సి సహ్యాల్, శ్రీ ఎస్ జి, థాపార్ పింగ్ ల బిషన్ విందుకు పిలిచారు

మల్లికార్జునస్వామి ఆలయాన్ని పడగొట్టకుండా ఇంజంక్షన్

పాత సంస్థపై దావాలో సికిందరాబాద్ సిటీ సివిల్ కోర్టు జడ్జి చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 24 — ప్రభుత్వరంగంలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థ ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌వారు, మల్లికార్జునస్వామిదేవాలయాన్ని ధ్వంసంచేయకుండా సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు ఫస్ట్ అడిషనల్ జడ్జి తాత్కాలిక ఇంజంక్షన్ మంజూరుచేశారు

శ్రీ పోలం వీరయ్య మరో అయిదుగురు, మల్లికార్జునస్వామి స్వామి భక్తులుగాను, స్వామిభక్త కోటియోక్క జనరల్ బాడీ ప్రతినిధులుగాను ప్రాగా సంస్థపై ఫస్ట్ అడిషనల్ జడ్జి న్యాయస్థానంలో దావావేసి ఉన్నారు

ఆ దేవాలయం అందరూ పూజాపునస్కారాలు ప్రార్థనలు జరిపేస్థలంగా ప్రకటించాలని కోరడమే, ఆ దేవాలయ వ్యవహారాలలో ప్రాగాసంస్థ ఏ విధంగాను జోక్యంచేసుకోకుండా శాశ్వతమైన ఇంజంక్షనును జారీచేయాలని వీరు వాదించారు

వాదుల తరఫున శ్రీ జయప్ జ్వారకేశ్వరరావు కోర్టులో హాజరుకాగా కార్పొరేషన్ తరఫున శ్రీ కె రామగోపాల్ వాదించారు

శ్రీ కెనెడీ తమకు రక్షణశాఖకు ఇచ్చిన ఆదేశాన్ననుసరించి పరీక్షలు త్వరలోనే నిలుపుబట్టి ప్రారంభం కాగల పని అణుశక్తి సంఘం తన ప్రకటనలో తెలిపింది

క్రిస్మస్ దీవిప్రాంతానికి భారీ పరుపటలో నౌకలు సిబ్బందితో విమానాలు రోజూ వస్తున్నట్లు ఆచటినుంచి వోనలూబాకు తిరిగి వచ్చిన కార్మికులు చెపుతున్నారు టాస్క్‌ఫోర్స్‌లో సుమారు 11800 మంది వున్నట్లు అధికారిరిత్యా గత నెలలోనే చెల్లడయింది. విమానదళం 1700, నౌకాబలం 6600 మందులు 2800, ఇంకా చిల్లర కొద్దిమంది 400 మంది బ్రిటిష్ సైనిక సిబ్బంది కూడా వున్నట్లు కార్మికులు తెలుపుతున్నారు, ఆ సంఖ్యాక్రంగా విమానాలు వచ్చి చేరుతున్నవి నౌకల బలికూడ ఇది కూడా విశేషంగా పనులు మోసుకొస్తున్నవి. అయితే బాంబులను పడవేసే యుద్ధవిమానాలు కూడా కొన్ని వస్తాయి. బహుశః బి 52 భారీ బాంబర్లను వినియోగించవచ్చు

కేలిక రకాలు బి 57 జెట్ విమానాల సహాయంతో ప్రేలుళ్లు రికార్డు చేస్తారు మూడోస్థానికి బాంబర్ బి 58 ఇందులో ఏ పాత్రయూ వహించడంలేదని తెలిసింది

రష్యాతో భావిసంబంధాలపై ఈవారంలోమాక్-కెనెడీచర్చ

అధినాయకసమావేశంపైకూడా ఆలోచన

పరీక్షల సన్నాహవిరమణకు థాంట్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఏప్రిల్ 25

బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ వారాంతంలో యిక్కడ కలుసుకొన్నప్పుడు అధినాయక సమావేశంతోనూ సోవియెట్ రష్యాతో సంబంధాలపై సమస్త విషయాలు సింహావలోకనం చెయ్యనున్నట్లు నిన్న అధికారవర్గాలు తెలియజేసినవి

ఉభయులు కలసికాని లేదా ఏకక్కరోకాని శ్రీ కృష్ణమేనన్ తో కొత్తగా సంభాషణ జరుపదలచినా అన్ని విషయం కూడా వాషింగ్టన్ సమావేశంలో ప్రస్తావనకు రాగలదు

వచ్చేవారంలో క్రిస్మస్ దీవిలో అమెరికా అణ్వాయుధ పాటవ పరీక్షా పరంపరను ఉపక్రమిస్తేనే దానికి ప్రతీకారంగా రష్యాకూడా పరీక్షలు జరిపితేను పరీక్షా నిషేధంపై సంప్రతింపులకు అవకాశం పుటుందాలేదా అన్ని విషయంగురించి కూడా మాక్ కెనెడీలు ఆలోచించ బోతున్నారు

ఉభయపక్షాలు ఒకే విడత పరీక్షలు కొనసాగించివిమాదటే చర్చలకు పరిస్థితి మరింత అనుకూలంగా వుండగలదని రాజకీయవర్గాలు భావిస్తున్నట్లు రాయటర్ విలేఖరి వ్రాస్తున్నారు ఈ పరీక్షలతో ఉభయపక్షాలు తమ తమ అణ్వస్త్రాలను రూపానికి తెచ్చుకొనగల వారవుతారని కూడా పేర్కొన్నారు

థాంట్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, ఏప్రిల్ 25 అణ్వాయుధ పాటవపరీక్షలను జరుపవలదని వివిధరాజ్యాలకు ఐక్యరాజ్య సమితి శాశ్వతిక ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ నిన్న విజ్ఞప్తి చేశారు

సమితి విలేఖరులసంఘం జరిపిన విందులో ఆయన ప్రసంగిస్తూ పరీక్షలు జరుపవలదని సమితి సర్వ ప్రతినిధిసభ తీర్మానాలు చేసివున్న విషయాన్ని జ్ఞాపకపరిచారు

సారాప్కిన్ అందుకు సమాధానమిస్తూ తటస్థరాజ్యాలలో కొన్నిచెడ్డవీ మరికొన్నివీ మంచివీ అన్ని చేరుచెయ్యవలసిన పాశ్చాత్య రాజ్యాలు ప్రయత్నిస్తున్నవన్నారు

కెనెడీపై సి ఆర్ ఆశ

మద్రాసు, ఏప్రిల్ 24 నిష్పాక్షిక రాజ్యాలు కనుక శ్రీ బెర్ట్రాండ్ రసెల్ సూచనను ఆమోదిస్తే అమెరికా అధ్యక్షుడు కెనెడీఅణ్వస్త్రపాటవపరీక్షలను పునఃప్రారంభించటం తప్పక విరమించుకొంటారని శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి నేడిక్కడ అన్నారు

'కొంటివ కుంజేటికి మూడేకాళ్లు' అనే వైఖరి అమెరికన్ జాతీయుల శీలస్వభావాలకు విరుద్ధమనీ, గత ఏడాది రష్యాచేసిన అపరాధానికి ఇప్పుడు తలపెట్టిన పరాధం విరుగుడు కాజాలదనీ కూడా శ్రీ రాజగోపాలాచారి అన్నారు

శ్రీ కెనెడీతర్వాతనే పాటవపరీక్షలు ప్రారంభింపబోతున్నట్లు తమకు న్యూయార్కులోని అణ్వస్త్ర వ్యతిరేక సంఘానికి చెందిన ఒకరిదగ్గర నుంచి కబురు వచ్చిందని కూడా ఆయన అన్నారు.

రసెల్ సూచన

బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రసెల్ భారతదేశానికి, మరో 7 నిష్పాక్షిక దేశాలకూ తమ్ము ఒక విజ్ఞప్తి చేశారు దాని సారాంశం మేమిటంటే, అమెరికా అణ్వస్త్ర పాటవపరీక్షలుచేయ సుద్దేశించిన క్రిస్టమస్ దీవిప్రాంతానికి ఈ నిష్పాక్షిక రాజ్యాలు తలా ఒక పిడుగూ పంపి, అరిశ్యా పరీక్షలు జరగకుండా ఆటంకపరచాలని

ప్రధానమంత్రి వ్యాఖ్య

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిన్న లోక్ సభలో పాటవపరీక్షలు జరపవలదని అణ్వస్త్రాలుగల దేశాలకు విజ్ఞప్తి చేసినప్పుడు శ్రీ రసెల్ సూచనను ప్రస్తావించి ఇటా అన్నారు శ్రీ రసెల్ అంటేనూ, అణ్వస్త్రపాటవ పరీక్షలు ఆపుచేయటానికి ఆయన పడుపుతున్న ఉద్యమం అంటేనూ నాకెంతో అభిమానం కాని క్రిస్టమస్ దీవిలదగ్గర మహాయుద్ధనౌకలన్ని పంపటం ఎందుకో, దాని పర్యవసాన మేమిటో నాకు సరిగ్గా అర్థం కాలేదని ఒప్పుకుంటున్నాను

రూపాజీవులకు జుల్మానా

హైదరాబాద్, ఏప్రిల్ 25: పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ రాఘవరెడ్డి అజమాయిషీన జరిగిన దాడిలో కంకరీ బాగ్‌లోని ఒక వ్యభిచార గృహంలో పట్టుబడిన ముగ్గురు రూపాజీవులకు ఏడవనగర మాజిస్ట్రేటు శ్రీ జి మూలు ధీన్ రెండో రు 20 లు జుల్మానా విధించారు ముగ్గురు జుల్మానా కట్టేశారు

స్త్రీలకు

మే 1 నుండి ఆంధ్రమహిళా సభ, మైలాపూరులోని వెనారస్ మరియు ఆంధ్ర మెట్రికులకు తరగతులు ప్రారంభమవును వివరములకు 12 నయాపైసల స్టాంపుతో వ్రాయండి

అడ్వాన్సు పొందండి

300 600 శేరు 1200రూ॥, 50న పైసా 1 రూ॥, 2 రూ॥చొప్పున ప్రతిరోజూ రెండు యేండ్లలో తిరిగివెల్లించు పద్ధతిపై పొందండి.

SUJATA (Pri) LTD, 40 Qutab Road DELHI

రోజాపుష్ప లేహ్యము

అతిశీఘ్ర గర్భవాతం మందగతం హర్షించి తక్కగా విరోచనము తీర్చగ శక్తి కలిగించును 15 మి॥ డబ్బీ రు 1 40 కోసేరు 1 1-0 మా కాటలాగు కాంబరు ఉచితం

పి కి ఏ అండు కో, ఆయుర్వేద సమాజం పెరిదేవి, నెల్లూరు జిల్లా

ప్రతివారుహాయిగా దరిందరూనికి

పనామా బనియను

కొనుడి

పనామా పనైన కిడుప్పురు

ధనబాద్ లెవెల్ క్రాసింగ్ ప్రమాదం: రైల్వే అధికార్లదర్యాప్తు

కొందరు ఉద్యోగులపై కేసులు నమోదు: రైల్వే షంటర్, గన్నర్ పరారీ

ధనబాద్, ఏప్రిల్ 24 నిన్న రాత్రి వయాబజారు రైల్వే క్రాసింగు వద్ద ఇంజనులేని బోగీలు, బస్సు ఢీకొన్న పుదంతంలో రేపు తూర్పు రైల్వేశాఖ డివిజన్ సూపరింటెండెంట్ బిరంగ దర్యాప్తును జరుపుతారని సెంట్రల్ పోలీసు, శ్రీ ఎం ఎం ఖాన్ పత్రికా విలేఖరులకు చెప్పడిచేశారు

ఈ ప్రమాదంలో 18 మంది మరణించారు 29 మంది గాయపడారు

ఈ రైల్వేజిలా ఇంజనీర్, డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ కూడా డిపార్టుమెంటు తరఫున దర్యాప్తు జరుపుతారు

శ్రీ ఖాన్ కలకత్తా నుండి ఇవటి కొచ్చారు వారు ఆస్పత్రికి వెళ్లి ప్రమాదంలో గాయపడ్డవారిని పలకరించి వచ్చారు

వయాబజారుమీదుగా బీహార్ ప్రభుత్వం ఒక బంతెను నిర్మించవచ్చని శ్రీ ఖాన్ సూచించారు

ప్రమాదంలో మరణించిన ప్రతి ఒక్కరి బంధువులకు తూర్పు రైల్వే శాఖాధికారులు రు 200 లను మంజూరు చేశారు

కొంతమంది రైల్వే ఉద్యోగులపై రైల్వే పోలీసులు కేసులు నమోదు చేశారు పోలీసులు ప్రశ్నించగోరుతున్న రైల్వేషంటర్, గన్నర్ ఆచూకీ తెలియటంలేదు

ఈ ప్రమాదంలో బస్సు కండక్టర్ మరణించాడు డ్రైవర్ గాయపడ్డాడు

గోవావెళ్ళే భారతీయులకు అనుమతి పత్రాలు

త్వరలో రద్దుచేసే సూచన

పాంజిమ్, ఏప్రిల్ 25 గోవాలో ప్రవేశించదలచిన భారతీయులకు అనుమతిపత్రాలిచ్చే పద్ధతిని త్వరలో రద్దు చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది

పోర్చుగీసు పాలనను కూలదుట్టించటానికి గోవాలో భారత ప్రభుత్వం సైనికచర్య తీసుకున్నవెంటనే ఈ అనుమతిపత్రాల పద్ధతిని ప్రవేశపెట్టారు

గోవా భారతదేశంలో అంతర్భాగమైంగున ఈ అనుమతిపత్రాల పద్ధతిని వెంటనే రద్దుచేయాలని వివిధ రాజకీయ పక్షాలు ఇంతకు ముందు అభ్యర్థించి ఉన్నాయి

ఉపరాష్ట్రపతి ఎన్నిక

పార్లమెంటు భవనం 63 వ నెంబరు గదిలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 ఉపరాష్ట్రపతి ఎన్నికకు నిన్న సంఘం న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంలోని 63 వ నెంబరు గదిని నిర్ణయించింది ఎన్నిక 7 వ తేదీ వుదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగాలని సంఘం నిర్దేశించింది

పార్లమెంటు సభ్యులందరూ స్వయంగా వచ్చి వోట్లు వేస్తారు

పిడుగుపడి ముగ్గురి మృతి

జంషెడ్పూరు ప్రాంతంలో గాలివాన

జంషెడ్‌పూర్, ఏప్రిల్ 24 జంషెడ్‌పూర్ నుండా నేటి మధ్యాహ్నం తొలిసారి వీచిన వాయవ్య బుతుపవనాల కారణాలకు పుల్యన్ ప్రాంతంలో ముగ్గురు బలి అయ్యారు

ఈ ముగ్గురూ పిడుగుపడి మరణించారు వారిగృహాలు సర్వనాశనమయ్యాయి

వాయువేగం గంటకు 70 మైళ్ళ గరిష్ట వేగాన్ని అందుకున్నదని ఇవటి ప్రయోగశాల వెల్లడిచేసింది

బెర్లిన్ సమస్యపై గ్రోమికో ధోరణి

ఒక్కొకప్పుడు అపార్థం కల్గిస్తున్నదని అమెరికన్ వర్గాల విమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 25 బెర్లిన్, జర్మనీసమస్యలపై రష్యా అమెరికాల దౌత్యప్రతినిధులమధ్య జరిగిన సంప్రతింపుల పర్యవసానంపై సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో అందజా ఒక్కొక్కప్పుడు అపార్థం కలిగించేదిగాను, మరొక్కొక్కప్పుడు అధికఆశాభావంతో కూడుకొన్నదిగాను కన్పిస్తున్నదని అమెరికా అధికారులు గతిరాత్రి విమర్శించారు

అగ్రరాజ్యానికి ఇక చేరిమూరం లేదని కాంగ్రెస్ సభ్యులు అన్నారు ప్రయోగ పరీక్షలకు వ్యతిరేకంగా తప్పదంటే మరి నిరాయుధ రష్యా అంగీకరిస్తే ప్రయోగాలు మానివేస్తామని కెనెడీ చేసిన ప్రతిపాదన తుదివరకూ అలాగేనిలిచివుండగలదని ప్రభుత్వ వర్గాలవారు పొక్కి చెపుతున్నారు

హక్కులు గురించి హామీయిస్తే కమ్యూనిస్టు తూర్పుజర్మనీ ప్రభుత్వాన్ని గుర్తించడానికి అమెరికా సమ్మతి చూపిందని శ్రీ గ్రోమికో చెప్పడం గురించి వారు ప్రస్తావించి గుర్తించే ఉద్దేశం అమెరికాకు ఎన్నటికీలేదని స్పష్టంగా చెప్పివేశారు

జర్మనీ శాశ్వత విభజనను బట్ట సమ్మతించేటి ఏర్పాటుకు కెనెడీ ప్రభుత్వం అంగీకరించబోదని వారు సువిదితం చేశారుకూడా

ఇది ఇలా వుండగా అణ్వస్త్రపాటవ రహస్య పరీక్షల నిలా రణకు అంతర్జాతీయ తటిభి కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలనే అమెరికా, బ్రిటన్‌ల ప్రతిపాదనలను రష్యా మరొకసారి త్రోసి పుచ్చినట్టు జెనీవ నుంచి వార్త అందింది

మోటారు ట్రాలీ గాడి తప్పి ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 25 కేంద్ర రైల్వే నిజాంబాద్ కాజీపేట శాఖలో మూలాలి స్టేషన్ దగ్గర మోటారుట్రాలీ పట్టాలు తప్పిపడుతున్నదానిలో ప్రయాణంచేస్తున్న ముగ్గురు రైల్వే ఉద్యోగులు గాయపడ్డారు

అందులో ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ భాజా మెయిన్ లైన్‌కు తీవ్రముగాను డిప్యూటీ చీఫ్ ఇంజనీరు శ్రీ రామచంద్ర హెడ్ ఎక్యేయర్ శ్రీ విశ్వామిత్రులకు స్వల్పముగా గాయాలు తగిలినట్లు డివిజనల్ కార్యాలయంవారు ప్రకటించారు.



భారతదేశంలో రైలు ఛార్జీలు చాలా తక్కువ

లోక్‌సభలో మంత్రి జవాబు రైల్వేలపై పరిశీలన అనవసరమని భావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 మూడవ తరగతి ఛార్జీలను పెంచడం తగనిది అని విమర్శించడంలో నేడు లోక్‌సభలో కాంగ్రెసు ప్రతిపక్షాల సభ్యులందరూ ఏకీభవించారు

సభ్యుల తీవ్ర విమర్శలకు రైల్వేల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ సమాధానం చెప్పవలసివున్నది కాని యీనాటి విమర్శలకు ఉపమంత్రి శ్రీ రామస్వామి సమాధానమిస్తూ "ప్రపంచంలో కెల్లా భారతదేశంలోని ఛార్జీలు తక్కువగా వున్నాయన్నారు" రైల్వే కార్యనిర్వహణల ఫలితాలను నిమిత్తం ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించడం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు, ప్రపంచ వ్యాప్తంగా నిపుణులసంఘం అంటే ఆనేక నిపుణుల సంఘాలు రైల్వేల నిర్వహణను పరిశీలించాయనీ వాటి పరిశీలనలు సంతృప్తికరంగా వున్నాయి గనుకనే గత పంచవర్షం ప్రపంచ వ్యాప్తం రైల్వేలకు అప్పులూ డాయిచ్చి వున్నదని" శ్రీ రామస్వామి తెలియజేశారు.

ఆంధ్రకి వాగన్లు పెంచమని అభ్యర్థన

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (ఆంధ్ర) మాట్లాడుతూ, రైల్వేలలో పదుపాయాల పెక్కువ చేయవలసివారు వాని ఛార్జీల పెంపుదలను గూడా అంగీకరించాలని రైల్వేఛార్జీల పెంపుదలను బలపరిచారు అయితే ఆంధ్రప్రదేశ్ పక్కువ పదుపాయాలు చేయాలనీ వాగన్లు పరఫరా ఎక్కువచేయాలనీ కోరారు మద్రాసు డి యం కే సభ్యుడు శ్రీ షెడియన్ రైల్వేఛార్జీల పెంపుదలను తీవ్రంగా విమర్శించారు

రాజ్యసభలో సభ్యుల విమర్శ

ఇంతమించి గా జ్యసభ సభ్యులందరూ రైల్వేబడ్జెట్లలో మూడవ తరగతి ర్వేల్వేఛార్జీల పెంపుదలను వ్యతిరేకించారు ఇంగ్లండు కూగా మూడో తరగతి ప్రయాణీకులకు ఎక్కువ పదుపాయాలంకావా వి వాగ్వాదాలు

మద్రాసు స్వతంత్ర పార్టీ సభ్యుడొకరు రైల్వేల రేట్లు పెంచడానికి మారుగా తన ఆదాయాన్ని కొంతి సాధారణ రెవెన్యూకి జమకట్టడం మాని వేయడం కాగుంటుందని సూచనచేశారు.

రైల్వే వ్యవస్థను పటిష్టంచేసేపాదు పుగాపుంటే పన్నులకన్నే ప్రజలకు కొంతి ఉపశమనం కలుగజేయవచ్చునని, బీహారు కాంగ్రెసు సభ్యుడు శ్రీ సిన్హా అన్నారు మైసూరి కాంగ్రెసుసభ్యుడు శ్రీ పుట్టప్పపాటిల్ రైల్వేలకు మంచి ఎత్తక రచన వుండాలన్నారు మూడో తరగతి రైలు పెట్టెలకు "ఏర్ కండిషనింగు" చేయాలన్నారు

ఆంధ్రా కాంగ్రెసు సభ్యుడు శ్రీ కబీర్ అలీఖాన్, పాలెంపేరి ఛార్జీల పెంపుదలను బలపరుస్తూ ఆహారధాన్యాల రవాణా రేట్లను పెంచకూడదని వాదించారు ఆహారధాన్యాలు ధరలు పెరిగిపోయినట్లయితే దేశఆర్థిక విధానం దెబ్బతింటుందన్నారు

రైల్వేమండలాలను పునర్వ్యవస్థీకరించాలని శ్రీ ఖాన్ కోరారు

నాగార్జునసాగర్ డాంకొగజ్ నగరాల మధ్య బ్రాడ్ గేజ్ వేయాలని ఆయన కోరారు

బొంబాయిలో శ్రీరామ నవమి ఉత్సవాలు

బొంబాయి, ఏప్రిల్ 22 బొంబాయి ఆంధ్రమహాసభ వారు రేపోజు లపాటు శ్రీ రామనవమి ఉత్సవాలను వైభవముగా జరిపారు మహారాష్ట్ర అధ్యక్షులు శ్రీ వేదుల నరసింహ మూర్తి ఉత్సవ కార్యక్రమములను చక్కగా నిర్వహించారు ఒకరోజు మహిళామండల జరిపిన ఉత్సవ కార్యక్రమానికి శ్రీమతి బురా వేపేటప్పయ్య అగ్రతనం వహించారు చివరిరోజు ఉత్సవాలకు ఆంధ్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ డి వెంకటారెడ్డి విచ్చేశారు "బొంబాయిలోని ఆంధ్రప్రజలకు ఈ మహాసభవారు చాలా సాయపడుచున్నారు ముదావహముగ వున్నది" అన్న వ్యాఖ్యానాలు శ్రీ చంద్రారెడ్డి తన ఉపన్యాసములో చెప్పారు.

ఉపరాష్ట్రపతి డా రాధాకృష్ణనుండి సావనీర్ స్వీకరిస్తున్న "భార్యాభర్తలు" నాయిక శ్రీమతి కళ్లకుమారి

సరిహద్దు పోలీసులకు విస్తృతాధికారాలు

ప్రభుత్వ సంకల్పం. చైనా పాకిస్తాన్లనుండి ప్రమాదం ఎదుర్కోడానికి బందోబస్తు

డార్జిలింగ్, ఏప్రిల్ 24

చైనా-పాకిస్తాన్‌లనుండి భారతప్రాంతానికిగల ప్రమాదాన్ని నిరోధించేందుకు వీలుగా సరిహద్దుప్రాంతాలలోని పోలీసులకు విస్తృతాధికారాలు ఇవ్వగలరని నేడిక్కడ తెలియవచ్చింది

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సరిహద్దులన ఉన్న రాష్ట్రాలతో సంప్రతింపులు జరుపుతున్నదని అధికార వర్గాలు చెల్లడించాయి

సైనిక అజమాయిషీ నెహ్రూ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 తూర్పు పాకిస్తాన్ సరిహద్దు పరగల ముఖ్య ప్రాంతాలను సైనిక అజమాయిషీ క్రింద ఉంచాలని నేడు లోక్‌సభలో కొందరు సభ్యులు చేసిన సూచనను ప్రధాని నెహ్రూ తిరస్కరించారు

సాధారణంగా సైన్యం పనుకనే ఉంటుంది గనక విధులను నిర్వహించదు అయితే సరిహద్దులకద్ద తీవ్రసంఘటన ఎంధనిస్తే సైన్యం అక్కడికి వెళ్ళటానికి సర్వదా సిద్ధంగా ఉంటుంది అని ప్రధాని అన్నారు సరిహద్దు సంఘటనలు రెండు విధానాలనీ, ఒకటి రాజకీయంగా, రాజకీయ కక్షల ప్రోత్సాహ ప్రోద్బలాలతో జరిగేవనీ, రెండు-కేవలం దోపిడికి పశువుల దొంగతనాలకూ సంబంధించినవనీ ప్రధాని అన్నారు

పాకిస్తాన్ చేతాగ్యమా శిక్ష విధింపబడిన భారతీయ కర్నల్ భట్టాచార్యను విడుదల చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయా అని శ్రీ నాథ్ పాయ్ ప్రశ్నించగా ప్రధానమంత్రి కర్నల్ భట్టాచార్య పాక్ ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన పంపించారు మూర్ఖ చట్టపు హయాంలో ఎలాంటి విజ్ఞాపన పని చేస్తుందో మాకు తెలియదు అని అన్నారు

సరిహద్దు ప్రాంతంలోని ప్రతి గజానికీ రక్షణ ఏర్పాటు చేయటం సాధ్యం కాదని ప్రధానమంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు

అస్సాంలో రక్షణ ఏర్పాట్లు మీనన్ వెల్లడి

అస్సాం ప్రభుత్వంతో సంప్రతించిన మీదట కేంద్ర ప్రభుత్వం, సరిహద్దుల రక్షణ కనపరమవుతున్న కొన్ని ఏర్పాట్లు చేసిందని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల కాలంలో వెల్లడించారు

శ్రీ కవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మీనన్ సాధారణంగా సరిహద్దు ప్రాంతాల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదగునని ఐతే ఈ ప్రత్యేక ప్రాంతంలో మాత్రం ముప్తిందిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు

పాకిస్తానీల అక్రమ ప్రవేశ నిరోధానికి తీసుకున్న చర్యలను వివరించవలసిందని కోరగా శ్రీ మీనన్ పశువుల వెంటపడి భారత్‌లో అక్రమంగా ప్రవేశించే పాకిస్తానీల జరిగిట్టలనిండి పోలీసు వారనీ, సరిహద్దు అతిక్రమణ అని అర్థం వచ్చే పరిస్థితిలో జరిగే అక్రమ ప్రవేశాన్ని అరికట్టటం మాత్రమే సైన్యపు బాధ్యత అనీ అన్నారు అక్రమ ప్రవేశాలలో రెండురకాలు ఉన్నాయనీ, ఒకటి సంఘ వ్యతిరేక శక్తుల ప్రవేశమనీ, ఆ ప్రవేశంలో సైన్యానికి ప్రయోజనంలేదనీ, పాయకుల అక్రమ ప్రవేశం జరిగితేనే సైన్యం అడ్డుకోగలదనీ శ్రీ మీనన్ వివరించారు 'ఆక్కడికేవలో అధిక సంఖ్యాకులు అస్సామీలే' అని శ్రీ మీనన్ అన్నారు

నాగాలనిర్బంధంలో గల వైమానికులు

శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 నాగాల నిర్బంధంలోగల నలుగురు వైమానికుల గురించి రక్షణమంత్రి శ్రీ మీనన్ చెప్పిన దానికి, విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి మీనన్ చెప్పినదానికి తేడావున్నదని శ్రీ హేమ్‌బారువా శ్రీ నెహ్రూకు తెలియజేసినమీదట ఆ విషయాన్ని ప్రధాని యిలా వివరించారు

"నలుగురు వైమానికులు యింకా విడుదలకాలేదు ముప్పుందు అవుతారనే ఆశిస్తున్నాము బర్మా సరిహద్దులలో నాగాలకు బర్మీయులకు జరిగిన పోరాటంలో నాగాలు కొందరు వారికి లొంగిపోయారని తెలుస్తున్నది బహుశా యీ వైమానికులు కూడా బర్మీయులకు లొంగిపోయిన వారిలో వున్నారేమోనని భావించుతున్నాము"

బర్మా సరిహద్దులలో ప్రవేశించి నాగాలనుంచి భారత సైనికులు వైమానికులను విడిపించలేరని, బర్మా వారందుకు సమ్మతించలేక పోవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పారు మొత్తంమీద యీ విషయం తేటతెల్లంగా తెలియడం లేదనీ, ప్రభుత్వానికి తెలిసినంతవరకూ యీ వైమానికులను నాగాలు వదలిపెట్టరని త్వరలోనే వదలేస్తారని ఆశిస్తున్నారని శ్రీ నెహ్రూ అన్నారు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 కొత్త పార్లమెంటులోని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రథమ సమావేశం ఈనెల 29 వ తేదీ ఆదివారంనాడు జరుగుతుంది డెహ్రాడూన్‌నుండి ఏప్రిల్ 28 వ తేదీన న్యూఢిల్లీకి తిరిగి రానున్న ప్రధాని నెహ్రూ పార్టీ సమావేశంలో ప్రసంగించగలరని అనుకుంటున్నారు

ఏప్రిల్ 30 వ తేదీన పార్టీ కార్యనిర్వాహక వర్గం సమావేశం కానున్నది

మంత్రి ఆలపాటి కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 25 మునిసిపలు పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య 26 వ తేదీ ఉదయం రేపాలిలో బహుళుదోగుంటూరు తాలూకాలో పర్యటిస్తారు ఆయన విడుముక్కల గొర్లవారిపాలెం, గుంటూరు చూచి 27 ఉదయం ఇక్కడికి తిరిగివస్తారు.

అవినీతి నేరాల విచారణకు ప్రత్యేక జడ్జీల నియామకం

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 ప్రత్యేక పోలీసు సిబ్బంది వారు పెట్టే కేసులను విచారించటానికి ప్రత్యేక న్యాయమూర్తులను నియమించాలని కేంద్ర దేశీయాంగశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది

అలా చేయటానికి వీలులేకపోతే ప్రత్యేక పోలీసు సిబ్బంది వారు పెట్టే కేసులకు విచారణలో ప్రాధాన్యత ఇస్తూ అధికారులు జారీ చేయవలసిందిగా దేశీయాంగశాఖ రాష్ట్రాలను కోరింది

కేంద్ర దేశీయాంగ శాఖ అధ్యక్షతన పని చేస్తున్న ప్రత్యేక పోలీసు సిబ్బందిలందరగొండితనం, అవినీతి, మోసం పోర్జరీ, ధన దుర్వినియోగం ముప్పగు విషయాలను దర్యాప్తు చేసి కేసులు బనాయిస్తుంది ఈ కేసులను త్వరగా పరిష్కరించే అభిప్రాయంతో దేశీయాంగశాఖ పై ఆదేశాలు జారీ చేసింది

కొన్ని రాష్ట్రాలలో ప్రత్యేక పోలీసు సిబ్బంది వారు పెట్టిన కేసులను విచారించటానికి పూర్తి కాలపు న్యాయమూర్తులూ, ప్రత్యేక మేజస్ట్రేట్లు నియమిస్తారైనాటు ఇతర రాష్ట్రాలలో ఈ న్యాయమూర్తులూ, మేజస్ట్రేట్లు ఇతర పనులుకూడ చూస్తున్నారు ఈ రెండవ పద్ధతిగల ప్రదేశాలలో ప్రత్యేక పోలీసు సిబ్బందివారు పెట్టిన కేసుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్నది

సామర్లకోట మున్సిపల్ ఎన్నికలు

హైకోర్టులో రిట్‌పై న్యాయమూర్తి ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24 — సామర్లకోట కమీషనరు యీ నెల 10 వ జారీచేసిన ప్రకటనను పురస్కరించుకొని మే 6 వ జరుగవలసి ఉన్న పురపాలకసంఘం ఎన్నికలను నిలుపు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రి నేడు ఉత్తరువు చేశారు

నియమ నిబంధనల ప్రకారం యిచ్చవలసిన 30 రోజుల నోటీసు యిచ్చి ఉండనందువల్ల, సామర్లకోట జనాభా 30 వేల జాటివందున వార్డుల పునర్విభజన జరుగవలసి ఉన్నందువల్ల యీ ఎన్నికల ప్రకటన అక్రమమని వాదిస్తూ శ్రీ యస్ కె వై రామలింగప్రసాద్ ఒక రిట్ దరఖాస్తును దాఖలుచేశారు

ఈ దరఖాస్తుపై తీర్పు చెప్పుతూ న్యాయమూర్తి స్టే మంజూరుచేశారు

దరఖాస్తుదారుల తరఫున న్యాయవాదులు శ్రీయుతులు యస్ కృష్ణరావు, యస్ యస్ రామకృష్ణరావు, యస్ జగన్నాథరావు వాదించారు

సాలార్‌జంగ్ ఆస్తి

హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24 సాలార్ జంగ్ ఆస్తి పాస్తులను ఎవరికీ అప్పగించకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్నీ, సాలార్‌జంగ్ ఆస్తి విధిజన దావాలో రిసీవర్‌గా నియమితుడైన వ్యక్తినీ నిరోధిస్తూ ఉత్తర్వులు జారీచేయాలని జయశాలీ చేరం ఉరఫ్ లక్ష్మీ పెటుపున్న రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రి నేడు దాఖలు చేసుకున్నారు

శ్రీ శేషుడు సాలార్‌జంగ్‌కు తాను తనయనీ, అయితే తనవంటి నిజమైన వారసులను విడిచిపెట్టి కొందరు తమ వారసులమని 1958 లో ఒక దావా వేసి రాతి డిక్రీనికూడ సాధించి ఆస్తిని తమ మధ్యనే పంచుకోవాలని ప్రయత్నిస్తున్నారనీ ఆమె తన దరఖాస్తులో వివరించింది

తన అర్హతను ప్రకటించటానికీ, తన ఆస్తిని పునః స్వాధీనం చేసుకోవటానికీ దరఖాస్తుదారురాలు సిటీ సివిలుకోర్టులో దావా వేసి ఉన్నది

సాలార్ జంగ్ ఆస్తి విషయంలో ప్రభుత్వం చేసిన రెండు శాసనాలవల్ల ఆస్తిపాస్తుల విషయం చూడటానికి ఒక సంఘం నియుక్తమైందనీ ఆ సంఘానికి గల అధికారం తొలగించేందుకు తగిన నిబంధనలు లేవనీ రెండు చట్టాలవల్ల ఈ ఆస్తిలో వ్యవహరించేహక్కు సివిలు కోర్టులనుండి తీసివేయబడిందనీ దరఖాస్తుదారు వివరించింది

ఈ దరఖాస్తుపై న్యాయమూర్తి ఆస్తి అప్పగింతను నిలుపుచేస్తూ తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వులు జారీచేశారు

శ్రీయుతులు డి సూర్యప్రకాశరావు ఎ సత్యనారాయణరావులు దరఖాస్తుదారుతరఫున హాజరైనారు

కాకినాడ ఏప్రిల్ 25: పండిత శ్రీ లంక నరసింహశాస్త్రి శ్రీ పైనడా ఎంకటాచలపతి పురమందిరమున ఈ 26 2 28 తేదీలలో సాయంత్రం 5-30 నుండి శ్రీ "భక్త రామదాస - త్యాగరాజ - మీరాబాయి నిధి" ఉపన్యాసాలిస్తారు.

అవినీతి నేరాలపై ప్రత్యేక పోలీసు సిబ్బంది పెట్టిన కేసుల పరిష్కారం

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 ప్రత్యేక పోలీసు సిబ్బంది వారు పెట్టే కేసులను విచారించటానికి ప్రత్యేక న్యాయమూర్తులను నియమించాలని కేంద్ర దేశీయాంగశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది

అలా చేయటానికి వీలులేకపోతే ప్రత్యేక పోలీసు సిబ్బంది వారు పెట్టే కేసులకు విచారణలో ప్రాధాన్యత ఇస్తూ అధికారులు జారీ చేయవలసిందిగా దేశీయాంగశాఖ రాష్ట్రాలను కోరింది

కేంద్ర దేశీయాంగ శాఖ అధ్యక్షతన పని చేస్తున్న ప్రత్యేక పోలీసు సిబ్బందిలందరగొండితనం, అవినీతి, మోసం పోర్జరీ, ధన దుర్వినియోగం ముప్పగు విషయాలను దర్యాప్తు చేసి కేసులు బనాయిస్తుంది ఈ కేసులను త్వరగా పరిష్కరించే అభిప్రాయంతో దేశీయాంగశాఖ పై ఆదేశాలు జారీ చేసింది

కొన్ని రాష్ట్రాలలో ప్రత్యేక పోలీసు సిబ్బంది వారు పెట్టిన కేసులను విచారించటానికి పూర్తి కాలపు న్యాయమూర్తులూ, ప్రత్యేక మేజస్ట్రేట్లు నియమిస్తారైనాటు ఇతర రాష్ట్రాలలో ఈ న్యాయమూర్తులూ, మేజస్ట్రేట్లు ఇతర పనులుకూడ చూస్తున్నారు ఈ రెండవ పద్ధతిగల ప్రదేశాలలో ప్రత్యేక పోలీసు సిబ్బందివారు పెట్టిన కేసుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్నది

చెఱకుపై గ్రామ పంచాయతీ సెస్సు

నిలుపుచేయాలని హైకోర్టులో రిట్ దరఖాస్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 24 — తుమ్మలపంచాయతీ ప్రాంతంలో విక్రయించే చెఱకుపై సెస్సు వసూలు చేయకుండా నిరోధించాలని కోరుతూ తుమ్మలపల్లి ఫ్యాక్టరీ ప్రాంతపు వ్యవసాయదారుల సంఘం దాఖలుచేసిన రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రి నేడు స్వీకరించారు

ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రకటించిన వాణిజ్య పంటలపైన మాత్రమే గ్రామ పంచాయతీ చట్టంక్రింద సెస్సువసూలు చేయవచు నని, చెరకును ప్రత్యేక వాణిజ్య పంటగా ప్రభుత్వం ప్రకటించలేదని దరఖాస్తుదారులు తమ పిటిషనులో వివరించారు

దరఖాసుదారుల పక్షాన శ్రీ వి అనంతబాబు, శ్రీ జి రామానుజాలు నాయుడు హాజరైనారు

హైదరాబాద్ విద్యుచ్ఛక్తి పనివారల సంఘం సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24 హైదరాబాదు విద్యుచ్ఛక్తి పనివారల సంఘం 19 వ తేదీన వారి యూనియన కార్యాలయంలో సమావేశమై, "ప్రభుత్వం చేసే తీరులో కనుక ధర్మం కలుగకుండా చెప్పినా విద్యుచ్ఛక్తి శాఖ వారి విషయంలో ఇంతవరకూ అటువంటి ప్రయత్నం జరుగలేదని, వెంటనే వీటిని ఆలోచించి రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి తగుచర్యలు తీసుకోవాలని" అధ్యక్షించారు పాత కనుపు భత్యాలను వేసికే తీరులో కలిపివేయాలని కోరారు

సంఘపొక్క కార్యవర్గం గ్రేడ్ల రివిజనులో విలంబన జరుగుతున్నందుకు హానుకుంటకరావు జీతాలసంఘం సూచనల అమలు యింతవరకూ జరుగనందుకు తన ఆందోళన వ్యక్తపరిచింది కొత్త స్కేళ్లలో వుద్యోగులను వేసి వారికి రావాల్సిన "అరియర్స్"ను కూడా యివ్వమని వారు కోరారు

కోలారులో బంగారు ఖనిజం తవ్వకం

జాతీయీకరణ తరువాత ఉత్పత్తిలో అభివృద్ధి

బెంగుళూరు, ఏప్రిల్ 24: కోలారు బంగారుగనుల జాతీయీకరణ జరిగిన మీదట గడచిన 52 నెలలలోనూ బంగారపు ఖనిజంఉత్పత్తి 2742268 టన్నులు పాలీషు 68250 టన్నులు అంతకు ముందుపు59 నెలలలోను 2947212టన్నులు పాలీషు 59948 టన్నులు

ఈ విషయాలను ప్రభుత్వం నేడొక ప్రకటనలో వివరించింది గనులను ప్రభుత్వం లాభపాటిగాను, సమర్థతతోను నిర్వహించలేకపోయిందన్న వార్తలను ఖండిస్తూ ఈ ప్రకటన చేసింది

"1961 మార్చితో అంతరైన 53 నెలలలోను వచ్చిన మొత్తం లాభాలు రు 58 లక్షల 90 వేలు; ప్రభుత్వ పెట్టుబడిపై వడీ పోను నికరలాభం రు 15½ లక్షలు ప్రభుత్వానికి సలహాలిచ్చే ఇంజనీర్లుగా జాన్ సేలర్స్ ఇంకా వ్యవహరిస్తూనే వున్నారు" అని ప్రకటనలో పేర్కొనబడింది (స్వ వి)

అర్హత లేనివారికి ఆయుధాల లైసెన్సు

ఇండోర్ పోలీసు ఉద్యోగులు 5 గురికి సస్పెన్షన్

ఇండోర్, ఏప్రిల్ 24: అర్హతలేని వ్యక్తులకు ఆయుధ లైసెన్సులు జారీ చేయటానికి కారకులైన ఇండోర్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ముగురు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్లు ఒక కానిస్టేబుల్ తమ పదవులనుండి తాత్కాలికంగా తొలగింపబడ్డారు

ఇండోర్ జిల్లాకలెక్టర్ ప్రాథమిక దర్యాప్తు జరిపి ఈ పుత్రిత్వాను జారీ చేశారు ఈ ఆరోపణలపై పోలీసుశాఖ మరి కొంతదర్యాప్తు చేస్తుంది.

దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చి ఇండోర్ చెలువల నివసిస్తున్న కొందరుమంది అనర్హులకు ఈ పోలీసు వుద్యోగులు తప్పుగా సిఫార్సులు చేసి వందల మొత్తం 150 అ భా ఆయుధ లైసెన్సులు జారీచేయ బడ్డాయని పోలీసు వున్నతాధికారి ఒకరు చెల్లడి చేశారు

ఇట్టి కేసులు సుమారు మరో 60 వాయిదా వేయబడివున్నాయని వారు తెల్పారు

60 రోజుల టూరిస్టు బస్సులో ప్రయాణంచేసి, తృప్తినీ, సుఖాన్నీ పొందండి తి 25-4-62 వ బెజవాడ నుంచి బైలుదేరి సికింద్రాబాద్ భద్రాచలం చూసుకొని బెజవాడ వచ్చి తిరిగి 30-4-62 ఉదయం ఎక్స్‌ప్రెస్‌కు తగిలించబడి వెళ్తుంది రాదలచినవారు 29 సాయంకాలం బెజవాడకు 30రాజమండ్రివాళ్లేరులకుచేరి మా బండి ఎక్కవచ్చు

బదరీ, కాశ్మీరు జైపూర్ ద్వారకలతో

సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలు

వేలమించకుండా భోజనాలు స్నానాలు, భోజనంతో 60 రోజులకు రు 325/- వెంట TMO ద్వారా అడ్వాన్సు పంపుతూ ఎక్కడబండి ఎక్కేది తెలియబరచగోర్తాం ఈ బండికి 5 టిక్కెట్లు మాత్రమే వున్నాయి త్వరపడండి

వివరాలకు గీతా ట్రావెల్ సర్వీస్ (రిజిష్టర్డు)

ఫోన P P 729, పప్పుబజారు, విజయవాడ-1

SWASTIK





Printed and Published for Nageswera Rao Estates (Pr vate) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad Phone: Madras: 22244 & 21747 Hyderabad 5703,